


# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 293 • పేజీలు : 8 • సోమవారం 15 జూలై 2024 • వెల : రూ. 5.00
Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati

## బిజెపి అధ్యక్షుడు ఎవరు?

- బిజెపి అధ్యక్షుడిగా జేపీ నడ్డా కొనసాగించే అవకాశం..?



**న్యూఢిల్లీ, జూలై 14 :** బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డాను ఈ ఏడాది చివర వరకు కొనసాగించే అవకాశాలున్నాయి. దీంతో కొత్త సంవత్సరంలో కాస్తా అటు ఇటుగా కొత్త అధ్యక్షుడి ఎన్నిక జరగనుంది.అసలు అయితే జేపీ నడ్డా పార్టీ అధ్యక్ష పదవి గతంలోనే మిగతా 7లో

## దేశంలో పెరిగిన నిరుద్యోగం

- ఉద్యోగాల కల్పనపై మరోసారి ప్రధాని అబద్ధాల వల
- కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే



**న్యూఢిల్లీ, జూలై 14 :** ఉద్యోగాలు కల్పనపై ప్రధాని మోడీ మరోసారి ' అబద్ధాల వల ' అల్లుతున్నారని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖర్గే ఆదివారం ధ్వజమెత్తారు. 20 23-24లో భారతదేశం దాదాపు 4.7 కోట్ల ఉద్యోగాలను కల్పించిందని మిగతా 7లో

## మణిపూర్‌లో మరోసారి కాల్పులు



- సిఆర్‌పిఎఫ్ జవాన్ మృతి

**ఇంఫాల్,జూలై 14 :** మణిపూర్‌లో మరోసారి కాల్పుల ఘటన చోటుచేసుకుంది. ఆదివారం ఉదయం జిర్బామ్ జిల్లాలోని మోంగ్‌బంగ్ గ్రామంలో అనుమానిత ఉగ్రవాదులు జరిపిన దాడిలో సిఆర్‌పిఎఫ్ జవాన్ మరణించినట్లు పోలీసులు తెలిపారు.ఓ పోలీస్ అధికారి కూడా గాయపడ్డాడని, అతనిని ఆస్పత్రిలో చేర్చామని అన్నారు.మృతుని బీహార్‌కు మిగతా 7లో



# ట్రంప్‌పై కాల్పుల ఘటన..

- ◆ ట్రంప్‌కు భారీగా పెరిగిన విజయావకాశాలు
- ◆ ట్రంప్‌కు ఒక్కసారిగా ప్రజల్లో 8 శాతం పెరిగిన మద్దతు
- ◆ మా నాన్న కోసం ప్రార్థించిన వారందరికీ కృతజ్ఞతలు : ఇవాంకా ట్రంప్
- ◆ ట్రంప్‌కు చెవి పక్కన తీవ్ర గాయం... ఆసుపత్రి నుంచి డిశ్చార్జి!

**అమెరికా,జూలై 14 :** పెన్సిల్వేనియాలో ఎన్నికల ప్రచార కార్యక్రమం సందర్భంగా అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ (ట్రంప్) పై ఓ దుండగుడు కాల్పులు జరిపిన ఘటన ప్రపంచ వ్యాప్తంగా చర్చనీ యాంశంగా మారింది. ఈ ఘటన తర్వాత ట్రంప్ విజయావకాశాలు భారీగా పెరిగినట్లు తెలుస్తోంది. పోల్డర్ తాజా నివేదికలో వెల్లడించింది.ఈ దాడి అనంతరం ట్రంప్‌కు ప్రజల్లో మద్దతు ఒక్కసారిగా 8 శాతం పెరిగినట్లు పేర్కొంది. దీంతో ఆయన ప్రస్తుత మిగతా 7లో

- ◆ మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండేను కలిసిన ఎపి సీఎం చంద్రబాబు
- ◆ చంద్రబాబుకు ఘనంగా స్వాగతం పలికిన ఏక్‌నాథ్ షిండే
- ◆ చంద్రబాబుకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి సన్మానించిన మహారాష్ట్ర సీఎం
- ◆ ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర మధ్య పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవడంపై చర్చ
- ◆ ఇద్దరి మధ్య దాదాపు అరగంట పాటు చర్చలు జరిగినట్లు సమాచారం
- ◆ డిజిటల్ రంగంలో అవకాశాల విస్తరణ అంశాలపై చర్చించినట్లు సమాచారం



# రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం అవసరం

**ముంబై,జూలై 14 :** ముంబై పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేతో భేటీ అయ్యారు. షిండే ఆహ్వానం మేరకు సీఎం చంద్రబాబు ఆయన నివాసానికి వెళ్లి కలిశారు. మహారాష్ట్ర సీఎం అధికారిక నివాసమైన వర్షకు విచ్చేసిన చంద్రబాబుకు ఏక్‌నాథ్ షిండే ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. చంద్రబాబు భేటీకి సంబంధించిన ఫోటోలను మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే ఎక్స్ వేదికగా షేర్ చేసుకున్నారు.పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర మధ్య పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవడం ద్వారా రెండు రాష్ట్రాల అభివృద్ధిని ఎలా మిగతా 7లో

## తెరుచుకున్న రత్న భాండాగారం తలుపులు..

అధికారికంగా ప్రకటించిన ప్రభుత్వం



**ఒడిశా,జూలై 14 :** దేశమంతా ఉత్కంఠగా ఎదురు చూస్తున్న పూరీ ఆలయంలోని రత్న భాండాగారం తలుపులు తెరుచుకున్నాయి. 1.28 గంటలకు ఈ ప్రక్రియ ప్రారంభం కాగా రహస్య గది తలుపులు తెరిచినట్టు ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. 11 మంది మిగతా 7లో

## రాజ్యాంగాన్ని రక్షించాలి



- ◆ ఎమర్జెన్సీ పొరపాటు, ఇందిరా గాంధీ కూడా అంగీకరించారు..
- ◆ కాంగ్రెస్ నేత చిదంబరం కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, జూలై 14 :** 1975, జూన్ 25న మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 'ఎమర్జెన్సీ' విధించారు. అయితే, జూన్ 25ని మిగతా 7లో

## విశాఖపట్నంకు మరో శుభవార్త

- విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టును తిరిగి పట్టాలెక్కించబోతున్న ప్రభుత్వం



**విశాఖ,జూలై 14 (ఆంధ్రపత్రిక):** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖపట్నం అభివృద్ధికి కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టును తిరిగి పట్టాలెక్కించబోతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మిగతా 7లో

## 'నరేంద్ర మోదీ' టాప్

- రికార్డ్ బ్రేక్ చేసిన ప్రధాని మోదీ..



**న్యూఢిల్లీ, జూలై 14 :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాత రికార్డులను బ్రేక్ చేశారు. ఓ సరికొత్త రికార్డును సృష్టించారు. దీన్ని ఇప్పట్లో ఎవరూ చెరిపేయలేరు. దారిదాపుల్లోనూ ఎవరూ లేరు. ఈ క్రమంలో అమెరికా మిగతా 7లో

## అండగా ఉంటాం

- ◆ కువైట్లో చావే దిక్కంటూ కన్నీటి పర్యంతమైన కార్మికుడు..
- ◆ ఆంధ్రప్రదేశ్‌కు తీసుకువచ్చేందుకు చర్యలు
- ◆ కువైట్ కార్మికుడికి నారా లోకేశ్ భరోసా



**అమరావతి, జూలై 14 (ఆంధ్రపత్రిక):** కువైట్లో వేధింపులకు గురైన కార్మికుడి వీడియోపై మంత్రి నారా లోకేశ్ మిగతా 7లో

## నేడు బంగాళాఖాతంలో అల్పపీడనం

- ◆ ఐదురోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు
- ◆ విశాఖపట్నం-భువనేశ్వర్ మధ్య తీరాన్ని తాకనున్న అల్పపీడనం
- ◆ ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం..
- ◆ వెల్లడించిన అమరావతి వాతావరణ కేంద్రం..



**అమరావతి, జూలై 14 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా వర్షాలు పడుతున్నాయి. కొద్దిరోజులుగా వేసవికాలానికి తీసిపోని రీతిలో ఎండలు మండిస్తుంటే ఇబ్బంది పడిన ప్రజానీకం ప్రస్తుతం వాతావర ణం చల్లబడటంతో హాయిగా ఊపిరి పీల్చుకుంటోంది. తాజాగా మిగతా 7లో

## బట్టీ పట్టడం వద్దు..



- ◆ అలాంటి చదువులతో స్కోరు పెరిగినా..స్కిల్స్ రావు
- ◆ నూతన విద్యా విధానం పరిమాణం కన్నా నాణ్యతపై ప్రధానంగా దృష్టి ఉంచాలి
- ◆ కేంద్ర హోంమంత్రి అమిత్ షా

7లో



## క్షమాపణ చెప్పండి

- ◆ సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్
- ◆ సీఎం రేవంత్ ఇచ్చిన మాట నిలబెట్టుకోండి..
- ◆ రేవంత్ సర్కారుపై కేటీఆర్ తీవ్ర విమర్శలు
- ◆ గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాల సంఖ్య పెంచాలి
- ◆ రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేశారా..

**హైదరాబాద్,జూలై 14 (ఆంధ్రపత్రిక):** రేవంత్ సర్కారుపై తీవ్ర విమర్శలు గుప్పించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్. రేవంత్‌రెడ్డి రాజకీయం నిరుద్యోగం తీర్చుకోవడానికి, నాడు రాష్ట్రంలోని యువతను రెచ్చగొట్టారని మండిపడ్డారు. ఇప్పుడు నిరుద్యోగులు ఆందోళన చేస్తుంటే పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మ్యూచువల్స్ డ్రీమ్ పిక్ మిగతా 7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# నరుడే భస్మాసురుడు

భస్మాసురుడు అనేవాడు అసలు చరిత్రలో ఉన్నాడో,లేడో అనే అంశం అలా ఉంచితే,వాడికి ప్రతినిధిగా మానవాళి సజీవంగా ఉంది.వాడి లక్షణాలను పుణికి పుచ్చుకొని, ప్రపంచాన్ని శాసించాలనుకుంటున్న మనిషి,తన మానసిక ప్రకృతికి తానే భస్మమైపోతున్నాడు.తనతోపాటు తన చుట్టూ ఉన్న ప్రకృతిని,కోట్ల జీవరాశులను భస్మం చేస్తున్నాడు.అందుకే, కంటికి కనిపించని కరోనా వంటి సూక్ష్మజీవులు,మంకీ పాక్స్ వంటివి పుట్టుకొస్తున్నాయి.మనిషి స్థాయి, భవిత ఏంటో తెలియజేస్తున్నాయి.. భూకంపాలు,సునామీలు, బీభత్సమైన తుపానులు, ప్రకృతి వైపరీత్యాలన్నింటికీ మానవ తప్పిదాలే మూలం.ఈ భూమిపై కోట్లాది జీవరాసులున్నాయి. అందులో మానవజాతి ఒకటి.మిగిలిన జీవులన్నీ తమపని తాము చేసుకుంటూ పోతున్నాయి.తమ బతుకులు తాము బతుకుతున్నాయి. కానీ,మనిషి ఒక్కడే వాటిని కుదురుగా ఉండనివ్వడంలేదు.తన అభివృద్ధి కోసం జీవరాశులను,ప్రకృతిని ధ్వంసం చేసుకుంటూ వెళ్తున్నాడు. తిరిగి ప్రకృతి కోపానికి తానే బలి అవుతున్నాడు.ఈ సమస్త సృష్టిలో జీవవైవిధ్యమే ఒక అందమైన అమరిక.కోట్ల జీవరాశుల్లోఏ ప్రయోజనం లేనిది ఒక్కటీ ఉండదు. గడ్డిపరక నుంచి గద్ద దాక, తూతువపిట్ట నుంచి తుమ్మచెట్టుదాకా అన్నీ అవసరమైనవి.ప్రతిదానికి ఇంకోదానితో సంబంధం ఉంది. ఇవ్వన్నీ కలిసి,ఈ జీవవ్యవస్థ నడుస్తోంది.చెరువుల్లో ఉండే కీటకాలను తిని కప్పలు జీవిస్తాయి. ఆ కప్పలను తిని పాములు జీవిస్తాయి.ఆ పాములను తిని గద్దలు జీవిస్తాయి.గద్దలు చచ్చిపోయిన తర్వాత వాటిని క్రిములు తింటాయి.తిని వూరుకోవు.వాటిని భూమిలో కలిపేస్తాయి.అవి మొక్కలకు ఎరువుగా మారుతాయి.అవి మనిషిని,మనిషితో పాటు మిగిలిన జీవవ్యవస్థలను బతికిస్తాయి.ప్రతి జీవికి,ఇంకొక జీవితో ఇంత అవసరం, ఇంత అనుబంధం ఉంది.ఇదంతా ఒక గొలుసుకట్టు విధానం.ఈ జీవవైవిధ్యంలో ఉన్న సత్యాన్ని, అవసరాన్ని,అనుబంధాన్ని మనిషి మెల్లగా మరిచిపోతూ ఈ బంధాలను తెంచేస్తున్నాడు.ఈ కోట్ల జీవరాశుల్లో ఒక్క ప్రాణి నశించినా,దాని ప్రభావం మిగిలినవాటిపై ఉంటుంది. వీటన్నింటిలో మనిషి జోక్యం ఎక్కువై పోతోంది.వీటి వినాశనానికి కారణమవుతున్నాడు.ప్రస్తుతం, ప్రతి ఏటా సుమారు 10,000 జీవరాశులు అంతరించి పోతున్నాయి.ఏ ఒక్క జీవి అంతరించినా,అది మానవ మనుగడకు ప్రశ్నగా మిగులుతోంది.జీవవైవిధ్యాన్ని క్షిద్రం చేస్తున్న సంధియుగంలో మనం ఉన్నాం.వీటన్నింటికీ కారణం మనిషిలో పెరిగిపోతున్న మితిమీరిన స్వార్థం.లక్షల సంవత్సరాల మనిషి మనుగడలో జీవనశైలి మారుతూ వస్తోంది.అనాగరికత నుంచి నవీన నాగరికత వైపు మనిషి పయనించాడు. ఆకులు అలములు తింటూ, చెట్టు బెరడ్లు కట్టుకొని, రాళ్లు కొట్టుకుంటూ, నిప్పును సృష్టించుకుంటూ జీవించిన దశ నుంచి అంతరిక్షంలో అడుగుపెట్టే వరకూ ఎదిగాడు.అంతటితో ఆగడం లేదు. అక్కడ కూడా మేడలు, మిద్దెలు కట్టాలనుకుంటున్నాడు.నేలవిడిచి సాముచేస్తున్నాడు. ఈ క్రమంలో,ఈ పరిణామంలో ఆధునిక జీవనశైలిలోకి వచ్చాడు.పరిశ్రమలు పేరుతో పర్యావరణ కాలుష్యం సృష్టించుకున్నాడు.దీంతో భూగోళం మొత్తం వేడెక్కిపోయింది. ఋతువులు మారిపోతున్నాయి. జీవవైవిధ్యం మొత్తం దెబ్బతింటోంది.మహాజీవ వైవిధ్యాలున్న ప్రాంతాల్లో భారతదేశం ప్రధానమైన దేశం. సుమారు 45వేల వృక్ష జాతులు, 77వేల జంతుజాతులు ఒకప్పుడు ఉండేవి.వీటిల్లో పదిశాతం పైగా ప్రమాదంలో పడ్డాయి. అడవులు దాదాపు యాభైశాతం అంతరించిపోయాయి. నీటి వనరులు డెబ్భై శాతం కోల్పోయాం.పచ్చికబైళ్ళు రూపుమాసిపోయాయి.వేట పేరుతో వన్యప్రాణులను చంపేస్తున్నాం. సముద్రతీరాలన్నీ అతలాకుతలం అయిపోయాయి.పిచ్చుకలు, కాకులు,రాబందులు,ఖడ్గమృగాల వంటి అరుదైన జాతుల మనుగడ ప్రమాదంలో ఉంది.ఇవ్వన్నీ జీవవైవిధ్యానికి గొడ్డలిపెట్టులు. ఆరోగ్యానికి పునాదుల్లో ఒకటైన ఆహారం కాలుష్య కాసారమయ్యింది. ప్రకృతివ్యవసాయం నుంచి రసాయానికి వ్యవసాయంలోకి వచ్చాం.ఈ విధానంలో చేస్తున్న ఆహార ఉత్పత్తిలో మనిషికి శక్తి చేరడం లేదు.నిస్సత్తువ, నిస్సారంలోకి వెళ్తున్నాడు. “కొంతమంది కుర్రవాళ్ళు పుట్టుకతో వృద్ధులు”, అని శ్రీశ్రీ అన్నట్లు,చిన్న వయస్సులోనే మనిషి వృద్ధుడవుతున్నాడు.రసాయన మందులతో ఉత్పత్తి చేసిన ఆహారం తింటూ, అనారోగ్యం పాలై, తాను కూడా మందులతోనే బతుకు సాగిస్తున్నాడు. ఒక్కమాటలో చెప్పాలంటే, ప్రకృతికి దూరమై, మందులకు దగ్గరయ్యాడు. మొన్నమొన్నటి వరకూ ప్రకృతిహితుడుగా ఉండే భారతీయుడు కూడా ప్రకృతిహతుడుగా మారిపోయాడు. జీవవైవిధ్య సంరక్షణ అంశంగా ప్రతి సంవత్సరం అంతర్జాతీయ సదస్సులు జరుగుతూనే ఉన్నాయి. కానీ, ఆచరణలో వేడి పుంజు కోవడం లేదు.పర్యావరణ విధ్వంసం-జీవవైవిధ్యంలో ఎదుర్కొంటున్న సవాళ్లు చర్చనీయాంశాలుగానే మిగిలిపోతున్నాయి.కాలుష్యం, వాతావరణ మార్పులు, ఆవాసాల నష్టం మొదలైన అంశాలు ఇప్పటికే ముసాయిదా ప్రతిపాదనలో చేర్చారు.మానవజీవన పరిణామ క్రమంలో, ప్రగతి మాటున మహానగరాలు, నగరాలు,పట్టణాలు పూర్తిగా జీవవ్యతిరేక వాతావరణంలోకి వెళ్లిపోయాయి. ఆదివాసులు జీవించే కొండలు,కోనల్లోనే జీవవైవిధ్యం ఇంకా పదిలంగా ఉంది. కనీసం, వాటినైనా పచ్చగా కాపాడుకుందాం. మిగిలిన దేశాలతో పోలిస్తే, భారతీయులు ప్రకృతిని ప్రేమిస్తారు. పూజిస్తారు. ఇంకా, ఇక్కడ జీవవైవిధ్యానికి అనువైన భౌగోళిక పరిస్థితులు ఉన్నాయి. జీవవైవిధ్య సంరక్షణకు అంతర్జాతీయంగా అనేక ఒప్పందాలు కుదుర్చుకున్నారు. చట్టాలు చేసుకున్నారు. కానీ,అవి ఆశించిన స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు.ప్రభుత్వాలు క్షేత్రస్థాయిలో అమలయ్యే చర్యలు చేపట్టడం అత్యంత ఆవశ్యకం. జీవవైవిధ్యాన్ని మనిషి ఎంత కాపాడుకుంటే? అంత మనుగడ సాగిస్తాడు. లేకపోతే,మిగిలిన జీవుల్లా,వాడూ ఏదో ఒకనాడు అంతరిస్తాడు. అశోకుడు చెట్లు నాటించెను.వృక్షో రక్షతి రక్షితః.. అనే వాక్యాలు కాగితాలకే పరిమితం చెయ్యకుండా,జీవితాలకూ అన్వయించుకుందాం.బతుకుదాం, బతికిద్దాం.

# సర్వ సమర్థురాలు దుర్గాబాయ్ దేశముఖ్



ఇంగ్లీషు చదవటం ఆ బాలికకు ఇష్టం లేదు. బడికి వెళ్ళటం కూడా మానేసింది. దేశ భక్తి భావాలు పెంపొందించుకొంటున్న దశలో, కేవలం ఎనిమిదేళ్ళ వయసులో ఆమెకు బాల్య వివాహం జరిపించారు. ఆ దంపతులు అన్యోన్యంగా మెలగలేదు. భర్తకు మరో మహిళతో వివాహం జరిపించింది. హిందీ నేర్చుకోవాలనే తపన పెరిగిన ఆ బాలిక 'బాలికా హిందీ పాఠశాల'ను ప్రారంభించింది. తోటివారికి మాత్రమే కాకుండా కన్నతల్లికి కూడా ఆ పాఠశాలలో హిందీ నేర్పించింది. కాంగ్రెసు పార్టీ అభిమానిగా, సంఘసేవకురాలిగా, నిజాయితీపరురాలిగా మెలుగుతూ “టికెట్ కొని కాంగ్రెసు పార్టీ మహాసభ ప్రాంగణంలోకి అడుగుపెట్టమని” పండిట్ జవహర్లాల్ నెహ్రూను అడ్డుకొంది. మహాత్మాగాంధీ ప్రసంగాలను తెలుగులోకి అనువదించే స్థాయికి పెరిగింది.“ఈమె భారతదేశపు స్వచ్ఛంద సంఘసేవకు మాతృమూర్తి” అని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీచే ప్రశంసించబడింది. సమాజసేవతో పాటు, దేశ సేవా కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగించిన నాయకురాలు దుర్గాబాయి.దుర్గాబాయి 1909 జూలై 15న జన్మించారు. రాజమహేంద్రవరం (రాజమండ్రి) వీరి జన్మస్థలం. తల్లి కృష్ణవేణమ్మ, తండ్రి ఆర్.వి.యస్. రామారావు, సనాతన సంప్రదాయ కుటుంబం. రామారావు కాకినాడ సబ్ కోర్టులో స్టెనోగ్రాఫర్గా పనిచేస్తుండేవారు. జమీందారీ కుటుంబీకుడైన గుమ్మడిదల సుబ్బారావుతో దుర్గాబాయి వివాహం జరిపించారు. అప్పటికి ఆమె వయసు ఎనిమిదేళ్ళు. సంఘసేవా కార్యక్రమాల్లో మునిగితేలే దుర్గాబాయికి భర్త, కుటుంబం, సంసారం అనే వాటికి దూరంగా వుంటూ వచ్చింది. భర్త సుబ్బారావుకు అమ్మాయమ్మ అనే మహిళతో వివాహం జరిపించింది దుర్గాబాయి. వారి దాంపత్యం ఎక్కువకాలం కొనసాగలేదు. వివాహమైన కొద్దిరోజులకే సుబ్బారావు మరణించారు. అమ్మాయమ్మ కూడా అటు తర్వాత దుర్గాబాయితో కలిసి సేవా కార్యక్రమాల్లో పాల్గొనటం అలవాటు చేసుకొంది.బడికి వెళ్ళి, ఇంగ్లీషు అక్షరాలు నేర్చుకోవటం దుర్గాబాయికి అసలు ఇష్టంలేదు. బడి మానేసింది. 13 ఏళ్ళ వయసులో కాకినాడలో 30 మందితో “బాలికా హిందీ పాఠశాల” ప్రారంభించింది. తల్లి కృష్ణవేణమ్మ కూడా ఆ స్కూలు విద్యార్థిగానే, హిందీ నేర్చుకుంది. పసితనంలోనే ఇంగ్లీషును వ్యతిరేకించటంతో పాటు, విదేశీ వస్త్రాలను నడిరోడ్డుపై తగుల బెట్టింది. రాట్నం తిప్పటం నేర్చుకొని, ఖద్దరు ధరించటం ప్రారంభించింది. గాంధేయవాదిగా మారి ంది. చిన్నప్పటి నుంచి సంగీతం, ముగ్గులు వేయటం, పూలజ డలు అల్లటం లాంటి కళల్లో దుర్గాబాయి నేర్పరి. 1922లో కాకినాడలోని కాంగ్రెసు కార్యాలయంలో అద్భుతమైన ముగ్గులు వేసి, ఆహుతులను అబ్బురపరచిందట. కాంగ్రెసును ఒక రథంగా చిత్రించి మహాత్మాగాంధీని రథ సారథిగా, నెహ్రూను అర్జునుడిగా చిత్రీకరించిందట. 1923లో కాకినాడలో నిర్వహించిన కాంగ్రెసు మహా సభలకు దుర్గాబాయిని ప్రవేశద్వారం దగ్గర టికెట్లు తనిఖీ చేసే బాధ్యత అప్పగించటం జరిగింది. జనంతో కలిసి లోపలికి వెళుతున్న జవహర్లాల్ నెహ్రూను టికెట్ చూపించమని దుర్గాబాయి అడగటం, ఆయన తడబడు తూ జేబులు తడుముకోవటం గమనించిన, అక్కడి నిర్వాహ కుల్లో ఒకరైన వెంకటప్పయ్య గబగబా వెళ్ళి, మన్నించమని వేడుకోగా, “ఆ అమ్మాయి తన కర్తవ్యం చక్కగా నిర్వహించింది. రెండు అణాలు యిచ్చి ముందు టికెట్ కొను. దేశానికి ఇలాం టివాళ్ళే అవసరం” అని నెహ్రూ కాపలాదారుగా వున్న దుర్గాబా యిని ప్రశంసించటం ఆమె జీవితానికి కలికితురాయి. మహాత్మా గాంధీ ఆంధ్ర పర్యటనకు వచ్చినపుడు వారి హిందీ ప్రసంగాలను తెలుగులోకి అనువదించే బాధ్యత కూడా దుర్గాబాయికే అప్పగించారు. స్థానిక నాయకులు కొందరు అందుకు అడ్డు చెప్పినా, ఆ బాధ్యతను దుర్గాబాయికే అప్పగించారు మహాత్మా గాంధీ. ఆ విధంగా ఆమె కాంగ్రెసు పార్టీలో కీలక వ్యక్తిగా గుర్తింపు పొందారు.1930లో మద్రాసులో జరిగిన ఉప్పు సత్యాగ్రహంలో ఆమె పాల్గొని అరెస్టయ్యారు. శిక్ష విధించబడి రాయ్ వెల్లూరు జైలులో గడిపారు. 1931లో గాంధీ - ఇర్విన్ ఒప్పందం మేరకు విడుదలయ్యారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నపుడు భారీ ఎత్తున పోలీసులు లాఠీచార్జీ చేయటం, దుర్గాబాయికి గాయాలై, శరీరం రక్తసిక్తమైనా, నినాదాలు ఆపకపోవటం గమనించిన 'లార్డ్ కనింగ్' అనే బ్రిటిష్ అధికారి దుర్గాబాయిని “ఆడ సింహం” గా అభివర్ణించారు. 1932లో అరెస్టయినపుడు ఆరునెలల జైలుశిక్షతో పాటు, 20 రూపాయిలు జరిమానా చెల్లించారు. మొత్తం మూడుసార్లు ఆమె జైలుకు వెళ్ళటం, శిక్ష అనుభవించటం జరిగింది. రాజకీయ ఖైదీగా దుర్గాబాయి మొదటితరగతి జైలులో గడిపి, అక్కడి సదుపాయాలు, సౌకర్యాలు అనుభవించవచ్చు. దుర్గాబాయి అందుకు విరుద్ధంగా 'సి' తరగతి జైళ్ళలోనే గడపటం విశేషం. ఆంగ్లభాష పట్ల వ్యతిరేకతతో, 5వ తరగతిలో ఆగిపోయిన చదువుపై 1933లో 24 ఏళ్ళ వయసులో దృష్టి సారించింది దుర్గాబాయి. 1934లో బెనారస్ హిందూ విశ్వ విద్యాలయంలో ప్రైవేటుగా మెట్రిక్ పరీక్ష రాసింది.1937లో ఆంధ్ర విశ్వ విద్యాలయం నుంచి బి.ఎ.డిగ్రీ అందుకొంది. బి.ఎ. ఆనర్సులో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణురాలైంది. అటు తర్వాత మద్రాసులోని 'లా' కళాశాలలో చదువు కొనసాగించి, 1941లో న్యాయవాద పట్టా కూడా అందుకొంది. న్యాయవాద వృత్తి కొనసాగించిన దుర్గాబాయి మంచి క్రిమినల్ లాయరుగా గుర్తింపు పొందింది. 1946లో నెహ్రూ ఆహ్వానం మేరకు ఢిల్లీ వెళ్ళి, రాజ్యాంగ నిర్ణాయసభ నిర్వహకురాలిగా 1950 వరకు పనిచేశారు.1951లో ప్రణాళికా సంఘం సభ్యురాలిగా నియమితులయ్యారు. 19 53 నుంచి కేంద్ర ఆర్థిక సంక్షేమ శాఖాధ్యక్షురాలిగా పదేళ్ళ పాటు కొనసాగారు.1959 నుండి 1961 వరకు జాతీయ విద్యామండలి అధ్యక్షురాలిగా పనిచేశారు.ఢిల్లీలో వివిధ హోదాల్లో కొనసాగుతున్న కాలంలోనే సి.డి. దేశముఖ్ పరిచయం, స్నేహంగా మారి పరిణయానికి దారితీసింది. 1953 జనవరిలో పండిట్ జవహర్లాల్ నెహ్రూ, శ్రీమతి ఇందిరాగాంధీ, విజయలక్ష్మీ పండిట్ల సమక్షంలో సి.డి. దేశముఖ్ - దుర్గాబాయిల వివాహం జరిగింది. సి.డి. దేశముఖ్ పూర్తి పేరు 'చింతామణి ద్వారకానాధ్ దేశముఖ్' వివాహం అనంతరం దుర్గాబాయి పేరు దుర్గాబాయ్ దేశముఖ్ గా రూపాంతరం చెందింది. సి.డి. దేశముఖ్ రిజర్వు బ్యాంకు గవర్నర్, ప్రణాళికా సంఘం సభ్యునిగా, కేంద్ర ఆర్థిక మంత్రిగా పనిచేశారు. వివాహం జరిగే నాటికి కేంద్ర సామాజిక సంక్షేమ బోర్డుకు దుర్గాబాయి అధ్యక్షురాలు. ఆ కమిటీలో పండిట్ నెహ్రూ, టి.టి. కృష్ణమాచారి, గుల్జారీలాల్ నందా, సి.డి. దేశముఖు సభ్యులు. భార్యాభర్తలు ఒకే సంస్థలో కొనసాగటం సభ్యత కాదని భావించిన దుర్గాబాయి, తన అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. 1960లో జాతీయ మహిళా విద్యాసంఘం అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. ఊహ తెలిసినప్పటి నుంచి సేవా కార్యక్రమాల పట్ల ఉత్సుకత కనబరిచిన దుర్గాబాయి 1938లో హైదరాబాదులోను, “ఆంధ్ర మహిళా సభ” ను ప్రారంభించి, దాన్ని అటు తర్వాత మద్రాసుకు విస్తరింపజేశారు. దీని ద్వారా స్త్రీ శిశు మహిళా సంక్షేమానికి అవిరళ కృషి చేశారు. అప్పటి రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ దీన్ని ప్రారంభించటం విశేషం. అటు తర్వాత ఈ సంస్థ శాఖోపశాఖలుగా విస్తరించింది, విరాజిల్లింది.మహిళాభ్యున్నతే ప్రధానోద్దేశ్యంగా ముందుకు సాగిన దుర్గాబాయి 1941 లోనే “ఆంధ్ర మహిళ” అనే మాస పత్రికను ప్రారంభించి సంపాదకత్వం కూడా వహించారు. అంతకుముందే సాహిత్య విలువలతో వెలువడే “శారద, భారతి, గృహలక్ష్మి” లాంటి పత్రికల్లో దుర్గాబాయి రాసిన వ్యాసాలు ప్రచురించబడేవి. సాహిత్యం పట్ల మక్కువ కలిగిన దుర్గాబాయి 'ప్రేమ్చంద్' కథల్ని తెలుగులోకి అనువదించారు. ఆమె రచనల్లో “భారతదేశంలో సాంఘిక సంక్షేమం” అనే గ్రంథం ఇప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తుంది.“లక్ష్మి” అనే ఒక నవల కూడా ఆమె రాశారు.“చింతామణి మరియు నేను” అనే పేరుతో ఆమె తన ఆత్మకథను కూడా రాసింది.”ది స్టోన్ దట్ స్పీక్స్” అనే పేరుతో 58 సంవత్సరాల ఆంధ్ర మహిళా సభ చరిత్రను నిక్షిప్తం చేశారు.1963లో ఆంధ్ర విశ్వ విద్యాలయం దుర్గాబాయి దేశముక్కి గౌరవ డాక్టరేటు ప్రధానం చేసింది.1971లో నెహ్రూ లిటరసీ పురస్కారం ఆమె అందుకున్నారు. యునెస్కో వారి పాల్ జి హోఫ్మాన్ పురస్కారం కూడా ఆమె అందుకున్నారు. వీటన్నింటి కన్నా విచిత్రమైన, వింతైన సంగతి భారత ప్రభుత్వం అందించే అత్యున్నత పురస్కారాలలో రెండవదిగా కొనియాడ బడుతున్న “పద్మ విభూషణ్ పురస్కారంను 1975లో దంపతులిద్దరూ అందుకున్నారు. తన సేవా కార్యక్రమాలతో బడుగు బలహీన వర్గాలకు సహకారం అందించిన దుర్గాబాయ్ దేశముఖ్ 1981 మే స్వర్గస్తురాలయ్యారు.

దాసరి ఆళ్వారస్వామి

# ఆంధ్రప్రదేశ్ తొలి ప్రధాన న్యాయమూర్తి కోకా సుబ్బారావు



రాజ్యాంగ సంక్రమిత ప్రాథమిక హక్కులను, సవరించేందుకు చట్టసభలకు వీలులేదని, అలాగే చట్ట సభలకు (పార్లమెంట్ కి) కూడా ప్రాథమిక హక్కుల ఉల్లంఘన చేసే అధికారం లేదని చారిత్రాత్మక తీర్పులు వెలువరించిన న్యాయమూర్తి కోకా సుబ్బారావు.కోకా సుబ్బారావు (జూలై 15, 1902 - మే 6, 1976) ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మొట్ట మొదటి ప్రధాన న్యాయమూర్తి, తొమ్మిదవ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి. రాజమండ్రిలో 1902 జూలై 15న కోకా సుబ్బారావు విద్యావంతులైన వెలమ కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి సుబ్రమణ్యేశ్వర నాయుడు కూడా రాజమండ్రిలో ప్రముఖ న్యాయవాదిగా పేరెన్నిక గన్నారు. తండ్రి చిన్నతనంలోనే మరణించారు. రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ పొందిన తరువాత, మద్రాసు లా కాలేజీలో న్యాయశాస్త్రం చదివారు. అక్కడ మంచి క్రీడాకారునిగా రాణించారు. టంగుటూరి ప్రకాశం పంతులుకు జూనియరుగా ఉన్న తన మామయ్య పి. వెంకట రమణారావు నాయుడు వద్ద సుబ్బారావు జూనియర్ గా వృత్తి ప్రారంభించారు. వెంకట రమణారావు మద్రాసు ఉన్నత న్యాయస్థానంకు జడ్జిగా పదవోన్నతి పొందిన తర్వాత, సుబ్బారావు తన బావమరిది పి.వి.రాజమన్నార్ తో కలిసి ప్రాక్టీసు కొనసాగించారు. రాజమన్నార్ ఆ తరువాతి కాలంలో అడ్వకేట్ జనరల్, తర్వాత మద్రాసు ఉన్నత న్యాయస్థానం యొక్క ప్రధాన న్యాయమూర్తి అయ్యారు. వీరిరువురు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోని ముఖ్యమైన ప్రధాన కేసులన్నీ చేపట్టారు. 1948లో సుబ్బారావు బెంచికీ నియమించ బడ్డారు.ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తర్వాత రాజాజీ, సీనియర్ జడ్జి అయిన గోవింద మీనన్ ను 1954లో గుంటూరులో ఏర్పాటు కానున్న ఆంధ్ర రాష్ట్ర హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా పంపాలను కున్నారు, అయితే ప్రకాశం పంతులు... హైకోర్టు ఏర్పాటును పర్యవేక్షించడానికి ప్రత్యేక అధికారిగా సుబ్బారావే కావాలని పట్టుబట్టిన కారణంగా గుంటూరులో హైకోర్టు ఏర్పాటు అయిన తర్వాత సుబ్బారావు ప్రధాన న్యాయమూర్తి అయ్యారు. 1956లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పుడు సుబ్బారావు హైదరాబాదు లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు తొలి ప్రధాన న్యాయమూర్తిగా కొనసాగారు.1954లో తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం స్థాపన సమయంలో, సుబ్బారావు విశ్వ విద్యాలయపు తొలి సంచాలకులుగా నియమించ బడ్డారు. విశ్వ విద్యాలయల చట్టాన్ని సవరించి రాష్ట్ర గవర్నరుకు విశ్వ విద్యాలయాల సంచాలక పదవిని పునరుద్ధరించే వరకు సుబ్బారావు ఆ పదవిలో కొనసాగారు.మద్రాసు హైకోర్టులో జడ్జిగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన తర్వాత 1958 జనవరి 31న ఆయన సుప్రీంకోర్టు జడ్జిగా నియమించ బడ్డారు. 1966 జూన్ 30న కోకా సుబ్బారావు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితు డయ్యారు. ఆయన వ్రాసిన తీర్పులలో ప్రసిద్ధ గోలక్నాథ్ - పంజాబ్ రాష్ట్రం కేసు అత్యంత ప్రముఖమైనది. ఈ కేసులో భారత రాజ్యాంగం ఆపాదించిన ప్రాథమిక హక్కులను చట్టసభలు సవరించేందుకు వీలులేదని తీర్పునిచ్చారు. చట్ట సభలకు (పార్లమెంట్ కి) కూడా ప్రాథమిక హక్కుల ఉల్లంఘన చేసే అధికారం లేదని చారిత్రాత్మిక తీర్పులో పేర్కొన్నారు. ప్రధాన న్యాయవాది సుబ్బారావు, జస్టిస్ షా, సిక్రి, షిలత్, వైదియలింగంతో కూడిన ధర్మాసనం ఈ తీర్పుని ప్రకటించింది. అలా పౌరుల ప్రాథమిక హక్కుల భంగంకు సంబంధించిన కేసుల విషయం వచ్చినపుడల్లా కోకా సుబ్బారావు పేరు గుర్తుకు రాక మానదు. సుబ్బారావు భారత నాలుగవ రాష్ట్రపతి ఎన్నికలలో, ప్రతిపక్ష పార్టీల యొక్క ఏకగ్రీవ అభ్యర్థిగా పోటీ చేయటానికి వీలుగా 1967 ఏప్రిల్ 11న న్యాయమూర్తిగా పదవీ విరమణ చేశారు. అయితే ఆ ఎన్నికలలో జాతీయ కాంగ్రెస్ అభ్యర్థి అయిన జాకీర్ హుస్సేన్ చేతిలో ఓటమి చవి చూశారు. సుబ్బారావు మే 6, 1976న బెంగుళూరులో మరణించారు.బెంగుళూరు విశ్వ విద్యాలయం ఆయనకు గౌరవ డాక్టరేట్ ఇచ్చి సత్కరించింది. సుమారు 55 ఏళ్ల తర్వాత మరో తెలుగు వ్యక్తి జస్టిస్ ఎన్వి రమణ కు ఈ అరుదైన అవకాశం లభించడం విశేషం.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# 40 ఏళ్ల తర్వాత తెరుచుకోనున్న రత్నభండార్



లక్షలాది భక్తజనం పాల్గొనే విశ్వవిఖ్యాత రథయాత్రతో ప్రపంచ వ్యాప్తంగా పేరొందిన పూరీ జగన్నాథుని ఆలయం మరోమారు పతాక శీర్షికలకెక్కింది. రాజుల నుంచి మొదలుకుని సామాన్యుల దాకా శతాబ్దాలుగా జగన్నాథస్వామికి సమర్పించుకున్న కానుకల చిట్టా గుట్టు వీడబోతోంది. ఆదివారం ఆలయం దిగువన ఉన్న ఆభరణాల నిల్వ గది (రత్న భండార్)ని దాదాపు 40 సంవత్సరాల తర్వాత లెక్కింపు కోసం తెరవబోతున్నారు. విషసర్పాలు ఉండొచ్చన్న వార్తల నేపథ్యంలో అత్యయిక ఔషధాలను సిద్ధంచేసి వైద్యులు , పాములు పట్టే వాళ్లను వెంటబెట్టుకునిమరీ పురావస్తు , ప్రభుత్వ అధికారులు లోనికి వెళ్లబోతున్నారు. జగన్నాథుడికి చెందిన వజ్ర , వైఢూర్యాలు , గోమేధిక , పుష్యరాగాలు , కెంపులు , రత్నాలు , స్వర్ణాభరణాలు , వెండి తదితరాల బరువును తూచి , వాటి నాణ్యతను పరిశీలించి వేరే గదిలో సురక్షితంగా భద్రపరచాలని నిర్ణయించారు.చాన్నాళ్ల క్రితం గది తాళం చెవులు పోగొట్టి ఒడిశాలోని బిజూజనతాదళ్ సర్కార్ ఆలయ సంపద సంరక్షణలో విఫలమైందని బీజేపీ అసెంబ్లీ ఎన్నికలవేళ ఆరోపణలు గుప్పించడంతో గది తలుపులు తెరచి సంపదను సరిచూడాలన్న డిమాండ్ మళ్లీ ఊపందుకుంది. అయితే గది తెరవడంపై శనివారం తుది నిర్ణయం తీసుకుంటామని ఒడిశా న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ శుక్రవారం చెప్పారు. 180 రకాల ఆభరణాలు 1978లో గదిని తెరచి ఆభరణాలు , వెండి , బంగారం నిల్వలను లెక్కించి మళ్లీ పొదవాటి చెక్కపెట్టెల్లో భద్రపరిచారు. ఆనాడు అన్నింటినీ లెక్కించడానికి 70 రోజులు పట్టింది. గదిలో 180 రకాలకు చెందిన అమూల్యమైన ఆభరణాలు స్వామివారికి ఉన్నట్లు సమాచారం. స్వచ్ఛమైన పసిడి ఆభరణాలు 74 రకాలున్నాయి. ఒక్కోటి 100 తులాల బరువైన పురాతన ఆభరణాలూ ఉన్నాయి.

**జగన్నాథ రహస్యం..!**

1978లో సంపద లెక్కించారు. అయితే జీర్ణావస్థకు చేరిన కొన్ని ఆభరణాల రిపేర్ పనుల కోసం 1985 జూలై 14వ తేదీన గది తెరిచారు. అప్పుడు నేను వెళ్లా. 9 అడుగుల పొడవు , 3 అడుగుల ఎత్తు ఉన్న 15 చెక్కపెట్టెల్లో ఆభరణాలను జాగ్రత్తగా భద్రపరిచారు. వెలకట్టలేని ఆభరణాలతోపాటు ఎంతో బంగారం, వెండి నిల్వలు గదిలో దాచారు. పెద్ద సింహాసనం , ఉత్తర భారత భక్తులు జగన్నాథ , బలభద్రులకు సమర్పించిన అరటి పువ్వు ఆకృతి చెవిదిద్దులు ఇలా ఎన్నో విభిన్న ఆభరణాలు అక్కడున్నాయి. తర్వాత గది తలుపులు మూసి రెండు రకాల తాళాలు వేసి సీల్వేశారు. తాళం చెవులను ట్రెజరీ ఆఫీస్ నుంచి వచ్చిన కలెక్టర్కు అందజేశాం' అని ఆనాటి ఆలయ నిర్వహణ అధికారి రవీంద్ర నారాయణ మిశ్రా రెండేళ్ల క్రితం ఒక టీవీ చానల్ ఇంటర్వ్యూలో చెప్పారు. 125 శతాబ్దంలో పూరీ ప్రాంత రాజుకు లొంగిపోయిన సామంతరాజుల కిరీటాలు , యుద్ధంలో గెల్చుకున్న విలువైన సొత్తునూ రహస్య గదిలో భద్రపరిచారని తెలుస్తోంది.

**2018లో మరోసారి ప్రయత్నించి..:**పురాతన గది శిథిలమై గోడలకు చెమ్మ రావడంతో గది పటిష్టత , ఆభరణాల పరిరక్షణ నిమిత్తం గది తలుపులు తెరవాలని హైకోర్టు ఆదేశాల మేరకు 2018 ఏప్రిల్ 4వ తేదీన 16 మంది సభ్యుల భారత పురావస్తుశాఖ నిపుణుల బృందం గది తెరిచేం దుకు వెళ్లింది. అయితే తాళం చెవి అదృశ్యమయిందన్న వార్తల నడుమ వెనుతిరిగింది. అయితే కిటికీ నుంచి చూసి గది గోడలు దెబ్బతిన్నట్లు , పైకప్పు పెచ్చులు ఊడినట్లు నిర్ధారిం చుకున్నారు. ఈ తతంగం అంతా 40 నిమిషాల్లో ముగిసింది. చీకటిగదిని మళ్లీ 40 ఏళ్ల తర్వాత తెరుస్తున్న నేపథ్యంలో ఈసారైనా అన్ని ఆభరణాలు , బంగారం , వెండి నిల్వలను సరిచూసి శిథిల గది కి బదులు నూతన గదిలో సురక్షితంగా దాచాలని సగటు పూరీ జగన్నాథుని భక్తుడుకోరుకుంటున్నాడు.

సేనాధిపత్యం రమేష్



# మాకొద్దు బాబోయ్.. ఆ రొచ్చులో ఇళ్ల స్థలాలు

## ం కోటిన్నరతో కొని ఎక్కడో వాగులో ఇళ్ల స్థలాలు
## ం భగ్గుమంటున్న ముసునూరు గ్రామస్థులు

**నూజివీడు జూలై 14 (ఆంధ్రపత్రిక)** ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వడం కోసం మండల కేంద్రమైన ముసునూరులో కోటిన్నర నిధులు వెచ్చించి కొనుగోలు చేసిన ఏడెకరాల భూములు ఎందుకు పనికిరాని కొరకరాని కొయ్యగా మారాయని గ్రామస్థులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఆ భూములలో పెద్ద ఎత్తున నీళ్లు నిలిచి రొచ్చు, రొచ్చుగా ఆ ప్రాంతం మారిపోయి అడుగువేస్తే రెండు అడుగులలోతు కూరుకుపోయే రీతిలో దర్శనమిస్తుంది. ప్రతి పేదవాడికి ఇంటిస్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలనే సదుద్దేశ్యంతో గత ప్రభుత్వంలో చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమానికి వైసిపి నాయకుల స్వార్ధపలితంగా ముసునూరులో ఆ లక్ష్యం ఆదిలోనే పడకేసింది. ఎవరికి అందే వాటాలు వారికి అందటంతో ఎవరికివారే నోరు మెదపడంలేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. 2020లో కొని కొల్లేరులో ఇంటి స్థలాలను ఇచ్చినట్లు సంజ్యపు వాగు పక్కన ఇళ్ల స్థలాలను ఇవ్వడాన్ని ముసునూరు గ్రామస్థులు జీర్ణించుకోలేక పోతున్నారు. అప్పటి ప్రభుత్వ నిబంధలు ప్రకారం ఉరికి 2 కిలోమీటర్ల దూరంలోపే ఇంటి స్థలాలకు భూములను సేకరించాలి, అదికూడా ఇల్లు కట్టడానికి అనువైన బలమైన ఎర్రమట్టి భూములు అయ్యి ఉండాలి. అయితే ముసునూరులో అధికార వైసిపి నాయకులకు చెందిన భూములు ఏడెకరాలను కొనుగోలు చేసే క్రమంలో నియమనిబందలు అన్ని తుంగలోకి తొక్కారు. అధికారులు కూడా నాయకులకు చెందిన భూమి అవ్వడంతో, ఆ భూములు ఇళ్ల స్థలాలకు పనికిరావని తెలిసికూడా అన్ని విధాలా నాయకులకు సహకరించి తమ స్వామి భక్తిని చాటుకున్నారు. ముసునూరులో ఇళ్ల స్థలాలకు కేటాయించిన ఏడెకరాలు ఊరికి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి, ఆ భూములు కూడా నల్లరేగడి చౌడు భూములు ఇంటి నిర్మాణం చేపట్టడానికి ఆ భూమి ఎందుకు పనిచెయ్యదనే భావన గ్రామస్థులలో వ్యక్తం అవుతుంది. ఎకరం పది లక్షలు కూడా చెయ్యని ఈ భూములను ఏకంగా ఎకరం 20 లక్షలు వంతున వెచ్చించి ప్రభుత్వ నిధులు కోటిన్నర వరకు వెచ్చించి కొనుగోలుచేశారు. కోటిన్నర వెచ్చించి కొనుగోలు చేసినప్పటికీ కోరకరాని కొయ్యిలుగా ఈ ఇంటి స్థలాల భూములు మారాయి. ఈ భూములలో ఇంటి స్థలం పట్టా పొందడమేగాని ఇంటి నిర్మాణం చేపట్టేవారు ఎవ్వరు ఉండరనే అభిప్రాయం నెలకొంది. తుమ్మచెట్లు మొలవడానికి మినహా ముసునూరులో ఇళ్ల స్థలాలకి కొని కేటాయించిన ఏడెకరాల భూములు ఎందుకు పనికిరావనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతుంది. ఇక్కడి ఏడెకరాలలో సుమారు 290 మంది వరకు ఇంటి స్థలాలు కేటాయించి జాబితాను సిద్ధం చేశారు. అయితే పట్టాలను తీసుకోవడానికి సైతం గ్రామస్థులు ఎవరు కూడా ముందుకు రాని పరిస్థితి నెలకొంది. గోపవరం రోడ్డులో మూడె కరాల అసైన్డ్ భూమిని సేకరించి ప్లాట్లను వేశారు. అందరు కూడా అక్కడే మాకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుకుంటున్నారు. కొని సంజ్యపు వాగు వద్ద కేటాయించిన స్థలాలు మాకు వద్దంటే వద్దు అని అంటున్నారు. ఆందోళనకి సైతం సిద్ధం అంటున్నారు. వైసిపి నాయకుల స్వార్ధ ఫలితంగా కారణంగా ప్రభుత్వం కోటిన్నర వెచ్చించి కొనుగోలు చేసిన ఇంటి స్థలాల భూములు ఎందుకు పనికిరాకుండా పోవడంతో బూడిదలో పోసిన ఎన్నీరులా కేటాయించిన కోటిన్నర నిధులు మారాయి. ముసునూరులో ప్రభుత్వం కొనుగోలు చేసిన ఏడెకరాలలో పట్టాలను జారీ చేసిన 290 మందికి ప్లాట్లను కేటాయించే పనులు జరుగుతున్నాయి. ఎవరికివారే మాకొద్దు ఆ రొచ్చులో ఇంటి స్థలాలు తీసుకోవడానికి ముందుకురాని పరిస్థితులు నెలకొన్నాయి. ఇళ్ల స్థలాల భూసేకరణ చిచ్చుతో గ్రామ వైసిపి రెండువర్గాలుగా చీలిపోయ్యింది, ఎక్కడో పనికిరాని భూమిని ఇళ్ల స్థలాలకు కేటాయించారని విషయాన్నిబిసి వర్గ వైసీపీ నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో ఓసి , వర్గంగా, బిసి వర్గంగా వైసిపి గ్రామంగా విడిపొయ్యింది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల ముందు బీసీ వర్గానికి చెందిన నాయకులు అందరు టీడీపీ లోకి చేరిపోయారు. ప్రస్తుత టీడీపీ ప్రభుత్వం ముసునూరు ఇళ్ల స్థలాల సమస్యపై దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**నాయకుల ఒత్తిడి కారణంగా తప్పలేదు :**

ముసునూరులో ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి కొన్న ఏడెకరాల భూమి ఎందుకు పనికిరానిదని తెలిసినప్పటికీ నాయకుల ఒత్తిడి మేరకు తలొగ్గక తప్పలేదని అప్పటి తహసీల్దార్ మదన్మోహన్ తెలిపారు. నాయకుల మాటను కాదని కుదరకపోవడం తోనా తరుపున సహకారం అందించక తప్పలేదని చేసిన పనిని అయన సమర్ధించుకున్నారు.

---

# వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడటానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది

### రాష్ట్ర గనులు, మైనింగ్, జియాలజీ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర





**మచిలీపట్నం, జులై 14 (ఆంధ్రపత్రిక) :** వక్ఫ్ బోర్డ్ ఆస్తులను కాపాడటానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, మైనార్టీ లందరూ ఐకమత్యంగా మెలగాలని, వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో తోడ్పడుతుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఆబ్కారి శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం నగరంలోని రాజుపేటలో ఉన్న బిస్మిల్లా ఖాన్ షాదీఖానాలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మొహరం పండుగ సందర్భంగా 123 మంది అస్థానాల ముజావర్లకు ఒక్కొక్కరికి 5000 రూపాయలు చొప్పున బ్యాంకు చెక్కులను మంత్రి మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ మొహరం పండుగ దేవునికి నివాళులర్పించే కార్యక్రమమని, 40 రోజులు పైగా దుఃఖ దినాలుగా దీక్ష పూని కర్బలా మైదానంలో జరిగిన త్యాగాలకు ఫలితంగా ప్రపంచ వ్యాప్తంగా షియా సోదరులు ఈ కార్యక్రమం జరుపుకుంటున్నారన్నారు. హైదరాబాద్ తర్వాత నగరంలోనే ఈ కార్యక్ర మం ఎంతో బాగా చేస్తారని ముస్లింలందరూ ఐకమత్యంగా మెలగాలని, వారికి ప్రభుత్వపరం గా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానన్నారు.షియా సోదరులు మొక్కులు తీర్చుకోవడానికి ఆస్థానాలకు వస్తారని, ఆ ఆస్థానాలకు మరమ్మతులు చేపట్టి సున్నము వేయుట తదితర ఖర్చులకు గాను, ప్రస్తుతం మచిలీపట్నం నుండి 106 దరఖాస్తులు, పెడన నుండి 17 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇంకా రాబోయే రోజుల్లో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఇటువంటి కార్యక్రమాలు చేయు ప్రాంతాలను గుర్తించి వారికి కూడా ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే వారికి కూడా అవకాశం కల్పించి ఆర్థిక సహాయం అందిస్తామన్నారు.

వచ్చే సంవత్సరం అధిక మొత్తం మంజూరు చేసేందుకు వీలుగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు. గతంలో కమ్యూనిటీ హాలు కోసం స్థలం గుర్తించినప్పటికీ అది కార్య రూపం దాల్చలేదని త్వరలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇకపై తాను వారంలో ఒకరోజు నగర సంచారం చేసి ప్రజల బాగోగులను తెలుసుకుం టామన్నారు. అలాగే ఒకరోజు గ్రామీణ ప్రాంతంలో తిరిగి ప్రజలతో మమేకమవుతామన్నారు. మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ ప్రస్తుతం ఆస్థానాలకు ఇస్తున్న 5000 రూపాయలు ఆర్థిక సాయాన్ని వచ్చే సంవత్సరం పెంచేందుకు ప్రణాళిక ప్రకారం మంత్రితో కలిసి ప్రయత్నం చేస్తామన్నా రు. స్వాతంత్రం వచ్చాక ఎన్నడూ చూడని ఎన్నికలు ఈసారి చూసామని ఓట్ల శాతంతో పాటు మెజారిటీ కూడా గొప్ప మెజారిటీ ఇచ్చి కూటమిని గెలిపించారన్నారు. పోలైన ఓట్లే లక్ష ఓట్లు ఉంటే అందులో 50వేలకు పైగా ఓట్లతో శాసన సభ్యులు కొల్లు రవీంద్రను గెలిపించడం గొప్ప విశేషం అన్నారు. అలాగే తనను కూడా గొప్ప మెజారిటీతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించి తమ భుజస్కంధాలపై భారం మోపారని, మా వంతు బాధ్యతగా పనిచేస్తామన్నారు. నగరంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం 1.10 కోట్ల రూపాయలు మంజూరు చేయించి వచ్చే 2, 3 సంవత్సరాల్లో పూర్తి చేస్తామన్నారు. అలాగే ఈద్గా ప్రహరీ నిర్మాణానికి 25 లక్షల రూపాయలు వచ్చే 4 సంవత్సరాలలో పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి షమీ ఉన్నిసా, స్థానిక నాయకులు బండి రామకృష్ణ, రాష్ట్ర వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్ అల్తాఫ్ హుస్సేన్, ముస్లిం సోదరులు రషీద్ హుస్సేన్, ఇలియాస్ భాష, షేక్ అమీర్ తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

---

## నేడే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం)

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం జూలై 14 (ఆంధ్రపత్రిక) ;** 15వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలను కోరారు.

---

## ఒబిళ్ళనేని లక్ష్మినారాయన,ఎమ్, పుల్లయ్య, బి.జగన్నాథం కుటుంబాలను ఆదుకుంటాం

### రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార శాఖా మంత్రి : కొలుసు పార్థసారధి



**నూజివీడు జూలై 14, (ఆంధ్రపత్రిక) ;** ముసునూరు, మండలం సూరేపల్లి గ్రామానికి చెందిన ఓబిళ్ళనేని లక్ష్మీనారాయణ, ముల్లంగి, పుల్లయ్య, బొట్ల, జగన్నా ధం, వీరు ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఆదివారం ఇంటింటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పరామర్శించారు. మరణించిన పెద్దలందరూ పార్టీకి ఎంతో సేవలు చేసారని వారిని తాను, మా పార్టీ ఎన్నడికి మరువలేమని వారి కుటుంబ సభ్యుల ను అన్ని విధాలుగా ప్రభుత్వం అదుకుంటుం దనీ ఓదార్చారు. వారి కుటుంబాలకు ఏవిధమైన అవసరం ఉన్నా నన్ను నేరుగా కలిస్తే తగిన సహాయ సహకారం ప్రభుత్వం తరుపున వెంటనే అందజేస్తానని భరోసా ఇచ్చారు. తదనంతరం మరణించిన వారి చిత్ర పటాలకు పూలమాలతో నివాళులు అర్పించారు. మంత్రివర్యులు వెంట గ్రామ పెద్దలు నాయకులు ,స్థానిక నాయకులు వున్నారు.

---

# టీటీడీ కళ్యాణ మండపాన్ని బాగు చేయండి

### మంత్రి కొల్లు రవీంద్రకు వినతి పత్రం అందించిన బ్రాహ్మణ సంఘ నాయకుడు పివి ఫణి కుమార్



**మచిలీపట్నం జూలై 14 (ఆంధ్రపత్రిక) ;** టీటీడీ కళ్యాణ మండపాన్ని రిపేరు చేయించి ప్రజలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్ది, తిరుమల దర్శన టికెట్లు ఇచ్చే ఆన్లైన్ కౌంటర్ ఏర్పాటు చేయించండి అంటూ, మంత్రి కొల్లు రవీంద్ర కు ప్రజా దర్బారులో బ్రాహ్మణ సంఘ నాయకుడు పివీ ఫణి కుమార్, వినతిపత్రం అందించారు. గతంలో మచిలీపట్నంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి భక్తులు తిరుమల వెళ్లి మొక్కులు చెల్లించుకొనుటకు గాను 300 రూపాయల దర్శన టికెట్లు, ఇతర సేవా టిక్కెట్లు, వసతి సౌకర్యాలు గతంలో రోజూ టోకెన్లు ఇచ్చేవారని, గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సౌకర్యాన్ని తీసివేశారని అన్నారు. దీనితో ప్రజలు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనము మరియు వసతి కోసం తిరుమల లేదా తిరుపతిలో గాని, ఆన్లైన్ ద్వారా గాని దర్శనం టికెట్లు తీసుకోవలసి వస్తోందని, ఆన్లైన్ లో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం టిక్కెట్లు ఎప్పుడు ఓపెన్ చేస్తున్నారో కూడా ప్రజలకు సరిగా తెలియడం లేదని, ఆన్లైన్ టోకెన్లు పొందుటకు చదువురాని చాలామంది భక్తులు పలు ఇబ్బందులకు గురి అవుతున్నారు అని, అంతేకాకుండా సదరు తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం ప్రజలకు చాలా తక్కువ ఖర్చుతో ఫంక్షన్స్ చేసుకోవడానికి, వివిధ రకాల ఆధ్యాత్మిక సభలు నిర్వహించుకోవడానికి బస్టాండుకు అతి దగ్గరగా ఉండటం వలన చాలా సౌకర్యంగా అందుబాటులో ఉండేది అన్నారు. ప్రజలకు టీటీడీ కళ్యాణమండపాన్ని అందుబాటులోకి తెచ్చే విధంగా కృషి చేయాలని మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి వినతి పత్రం ద్వారా తీసుకు వెళ్ళడం జరిగిందని, దీనిపై మంత్రి కొల్లు రవీంద్ర వెంటనే స్పందించి తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులతోనూ, దేవాదాయ శాఖ మంత్రితోను మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

---

# గుడ్డేటి కుటుంబాన్ని అన్ని విధాలుగా అదుకుంటాం

### రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



**నూజివీడు, జూలై 14 (ఆంధ్రపత్రిక) ;** ముసునూరు మండలం, గోపవరం గ్రామానికి చెందిన గుడ్డేటి రవి గారి కుమారుడు ఇటీవల మరణించడంతో రవి ఇంటిదగ్గరికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పరామర్శించారు. వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా అదుకుంటానని మంత్రి భరోసా ఇచ్చి ఓదార్చారు. మంత్రివర్యులు వెంట గ్రామ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

# ఏపీ, తెలంగాణలతో కలిసి పనిచేస్తాం






**విజయవాడ, జూలై 14 (ఆంధ్రపత్రిక) ;** ఇరు తెలుగు రాష్ట్రాలతో కలిసి పని చేస్తా మని అసోచామ్ ఏపీ తెలంగాణ చైర్మన్ కటా రవికుమార్ రెడ్డి అన్నారు. అసోచామ్ మొదటి ఆంధ్రప్రదేశ్, తెలం గాణ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాన్ని హైద రాబాద్ నోవాటెల్లో నిర్వహిం చారు. అసోచామ్ ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణ స్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ చైర్మన్, ఏక్సీస్ ఎనర్జీ గ్రూప్ సీఎండీ కటారు రవికుమార్ రెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలతో సహకరించడానికి ఛాంబర్ యొక్క నిబద్ధతను రవికుమార్ రెడ్డి నొక్కి చెప్పారు. సుస్థిరత, సాధికారత, వ్యవస్థాపకత, డిజిటలైజేషన్ వంటి కీలక రంగాలను గుర్తించి పరిష్కరించేందుకు అసోచామ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తుందని అన్నారు. ఈ రాష్ట్రాలలో కలుపుకొని, స్థిరమైన సామాజిక, ఆర్థిక వృద్ధిని నడపడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఏపీలో ఇటీవలి ఎన్నికలలో విజయం సాధించిన నారా చంద్రబాబు నాయుడును ఆయన అభినందించారు. ఈ సమావేశంలో శ్రీధర్ పిన్నపురెడ్డి, బన్సిధర్ బండి తదితరులు పాల్గొన్నారు.

---


## నార్దర్న్ ఆర్క్ క్యాపిటల్ లిమిటెడ్

**నార్దర్న్ ఎఆర్‌సి ఆర్క్ క్యాపిటల్ లిమిటెడ్** రెజి. కార్యాలయం: 10వ అంతస్తు, ఫేజ్-1, ఐఐటి-మద్రాస్ రీసెర్చ్ పార్క్, కనగం విలేజ్, తారామణి, చెన్నై - 600113, తమిళనాడు.
బ్రాంచ్ ఆఫీస్: నెం 708, గ్రౌండ్ ఫ్లోర్, నాగేశ్వరరావు పాతుల రోడ్, సత్యనారాయణ పురం, విజయవాడ - 52001, ఆంధ్రప్రదేశ్

### రూల్ - 8 (1) - స్వాధీనం నోటీసు

అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి నార్తర్న్ ఎఆర్‌సీ క్యాపిటల్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 మరియు సెక్షన్ 13(12) కింద అందించబడిన అధికారాలను ఉపయోగించడం ద్వారా భద్రతా ఆసక్తి యొక్క రూల్ 3తో చదవబడింది (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, రుణగ్రహీత (1) మిసెస్‌ని పిలుస్తూ 12 మార్చి, 2024 నాటి డిమాండ్ నోటీసును జారీ చేసింది. సునీత జనరల్ స్టోర్ (వ్యాపారం పేరు), (2) భీమవరపు సునీత (రుణగ్రహీత), (3) భీమవరపు జయరాం రెడ్డి (సహ రుణగ్రహీత) నోటీసులో పేర్కొన్న మొత్తం రూ. 46,73,521.23/- (రూపాయిలు నలభై ఆరు లక్షల డెబ్బై మూడు వేలు) ఐదు వందల ఇరవై ఒకటి మరియు పైసలు ఇరవై మూడు మాత్రమే) పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు వడ్డీతో పాటు 11 మార్చి 2024 నుండి 05 మార్చి 2024 నాటికి చెల్లించాలి.
రుణగ్రహీత ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైతే, సెక్షన్ 13 కింద అతనికి/ఆమెకు అందించబడిన అధికారాలను ఉపయోగించి దిగువ సంతకం చేసిన వ్యక్తి ఇక్కడ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీత/గ్యారంటర్/సహ రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలకు నోటీసు ఇవ్వబడుతుంది. (4) పేర్కొన్న చట్టం యొక్క 12 జూలై 2024న ఈ స్వాధీనం నోటీసుపై పేర్కొన్న నిబంధనలలోని రూల్ 8తో చదవబడింది. రుణగ్రహీత/గ్యారంటర్/సహ రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తికి సంబంధించిన ఏవైనా లావాదేవీలు రూ. 46,73,521.23/- (రూపాయిలు) మొత్తానికి నార్తర్న్ ఆర్క్ క్యాపిటల్ లిమిటెడ్ ఛార్జికి లోబడి ఉంటాయి. నలభై ఆరు లక్షల డెబ్బై మూడు వేల ఐదు వందల ఇరవై ఒకటి మరియు పైసలు ఇరవై మూడు మాత్రమే) 05 మార్చి, 2024 నాటికి చెల్లించాలి, దానితో పాటు 11 మార్చి, 2024 నుండి వడ్డీ, ఖర్చులు మొదలైనవి.

### ఆస్తి వివరణ

ఆర్ఎస్ నెంలో 48 స్క్వేర్ యార్డ్ లేదా 40.13 స్క్వేర్ యార్డ్ స్థలం, 1వ అంతస్తు ఆర్‌సిసి భవనం. 32,35, బేరింగ్ ప్లాట్ నెం. 438, ఎమ్ డబ్ల్యూ నెం.58, పాత అసిస్ట్ నం. 43177/336, కొత్త అసిస్ట్ నం. 305603, ప్రస్తుత అసిస్ట్ నెం. 1073154510, సమీప డోర్ నెం. 77-వి-438, వడ్డెర కాలనీ, పాయక్‌పురం, విజయవాడ వద్ద, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉంది. విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం యొక్క అధికార పరిధి. ఆర్.ఎస్.నెంలో 40 చదరపు గజాల విస్తీర్ణం లేదా 33.44 స్క్వేర్ మీటర్స్ స్థలం, 1వ అంతస్తు ఆర్‌సిసి భవనం. 30పి, 32పి, 33పి బేరింగ్ ప్లాట్ నెం. 439, ఎమ్‌డబ్ల్యూ నెం-.58, అసిస్ట్ నెం : 1073154511, కొత్త అసిస్ట్ నెం. 305603, సమీప డోర్ నెం. 77-వి-438, వడ్డెర కాలనీ, పాయక్‌పురం, విజయవాడ పరిమితిలో ఉంది విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో.

స్థలం: విజయవాడ
తేదీ: 15 జూలై, 2024

ఎస్‌డి
అధీకృత అధికారి,
నార్దర్న్ ఎఆర్‌సి ఆర్క్ క్యాపిటల్ లిమిటెడ్

# ప్రాణభయంతో మంచం పట్టిన ఎ.కొండూరు ప్రాంత ప్రజలు



**ఎ.కొండూరులో 15 రోజుల్లో ముగ్గురు మృతి**
**ప్రజలు డెంగ్యూ, మలేరియా,**
**వంటి వ్యాధుల బారిన పడి నరకయాతన పడుతుంటే నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న వైద్యాధికారులు**
**క్షీణించిన పారిశుద్ధంతో దోమలు,**
**ఈగలతో ప్రజలు అల్లాడుతున్నారు.**

**ఎ.కొండూరు జూలై 14 (ఆంధ్రపత్రిక) :** ఎ.కొండూరు మండలంలో నిన్న మొన్నటివరకు రెండు మూడు గ్రామాలకు పరిమితమైన విష జ్వరాలు అన్ని గ్రామాలకు విస్తరించాయి. మండల కేంద్రమైన ఎ.కొండూరులో 15 రోజుల వ్యవధిలోనే మూడో మరణం సంభవించింది. ఎ.కొండూరు దళిత వాడకు చెందిన సిద్ధం భారతి (40) జ్వరం వల్ల చిన్న అవుటుపల్లి లోని పిన్నమనేని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందింది.వరస మరణాలు సంభవిస్తుండటంతో ఎ.కొండూరు వాసులు ప్రాణ భయంతో బిక్కుబిక్కుమంటున్నారు. ఎ.కొండూరులో మృతిచెందిన ముగ్గురు జ్వరం వచ్చి మూడు నుంచి నాలుగు రోజుల వ్యవధిలోనే మృతి చెందడం చూసి జ్వర పీడితులు భయాందోళనకు గురవుతున్నారు. నిన్న మొన్నటి వరకు ఎ.కొండూరు దళితవాడ, పాత కొండూరు, గోపాలపురం గ్రామ ప్రజలను పట్టి పీడిస్తున్న జ్వరాలు మాధవరం వాసులను కూడా మంచం పట్టించాయి. అంతేకాక మండలంలో మిగిలిన గ్రామాలోనూ గిరిజన తండాల్లోనూ జ్వర పీడితులు నానాటికి ఎక్కువ అవుతున్నారు.జ్వరాలు ఇంతగా ఉధృతం అవడానికి కారణం దోమ కాటు వలనే తాము జ్వరాల బారిన పడుతున్నామని జ్వర పీడితులు వాపోతున్నారు. ఆర్థిక స్తోమత కలిగిన వారు తిరువూరు, మైలవరం, విజయవాడ లాంటి పట్టణాలకు వెళ్లి కార్పొరేట్ హాస్పటల్స్ లో వైద్యంచేయించుకుంటున్నారు. ఆర్థిక స్థోమత లేక కూలి పనులకు వెళితేనే కానీ పూట గడవని నిరుపేదలు గ్రామాల్లోని ఆర్ఎంపీ డాక్టర్ల వద్ద వైద్యం చేయించుకుంటూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. ఒళ్ళు నొప్పులతో ప్రారంభమవుతున్న ఈ జ్వరాలు శరీరం వాపు రావడం మోకాలపై మచ్చలు రావడం రక్త పరీక్షల్లో ప్లేట్లెట్ కౌంట్ పడిపోవడం ఎక్కువమందికి నిర్ధారణ అవుతున్నట్లు తెలుస్తుంది. ముఖ్యంగా పైన పేర్కొన్న గ్రామాల్లో కుటుంబ సభ్యులు ఎంతమంది ఉంటే అంతమంది జ్వరాల బారిన పడి మంచాలకే పరిమితమవుతున్నారు. మూడు రోజులుగా ముసురు వర్షాలు కురుస్తుండటంతో దోమలు ఎక్కువ అయ్యాయని దీంతో నిద్రలేని రాత్రులు గడుపుతూ జ్వరాలతో బాధపడుతున్నామని బాధితులు వాపోతున్నారు. ఇళ్ల బయట కూడా మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచి దోమలు వృద్ధి చెందుతున్నాయని దోమల నివారణకు వెంటనే గ్రామాల్లో దోమల మందు పిచికారి చేయించి దోమల నివారణకు చర్యలు చేపట్టాలని మండల ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు జ్వరాలతో బాధపడుతున్నా స్థానిక వైద్యాధికారులు పట్టించుకోవడంలేదని జ్వర పీడితుల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి.మృతి చెందిన ముగ్గురు ఎ.కొండూరు వాసులేనని ప్రభుత్వ ఆసుపత్రి కూడా ఎ.కొండూరులోనే ఉందని ఆసుపత్రిలోని డాక్టర్ కు గాని,సిబ్బందికి గానీ మృతుల కుటుంబాల జ్వర బాధితుల ఆర్తనాదాలు వినిపించడం లేదా అని ఎ.కొండూరు వాసులు ప్రశ్నిస్తున్నారు. ఇది కేవలం వైద్యాధికారుల నిర్లక్ష్యం కాదా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్యాధి కారులు ఎ.కొండూరు మండలంలోని జ్వర పీడిత గ్రామాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి జ్వర పీడితులకు రక్త పరీక్షలు చేసి మెరుగైన వైద్య సేవలు అందించాలని మండల ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అపర భగీరధుడు చంద్రబాబు నాయుడు

## కృత్తివెన్ను మండల తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య

**కృత్తివెన్ను 14 జూలై (ఆంధ్రపత్రిక) :** మండల ప్రజల దాహార్తిని తీర్చడానికి వచ్చిన పట్టిసీమ నీరు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానస పుత్రిక అయిన పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను, కృష్ణా జిల్లాకు తరలించడం ఒక భగీరథ ప్రయత్నం. ఆ ప్రయత్నంలో భాగంగానే నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రకాశం బ్యారేజ్ నుండి నీటిని విడుదల చేశారు. గుడ్లవల్లేరు లాకుల వద్ద మన ప్రియతమ నాయకులు కూటమి పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ నీటిని విడుదల చేసిన 24 గంటల్లో మండలానికి వచ్చి చేరింది పట్టిసీమ నీరు.నాలుగు రోజుల్లో సీతనపల్లి మెగా స్కీమ్ చెరువు ఫిల్టర్ బెడ్ లన్ని పూర్తిచేసి, పరిశుభ్రమైన నీరు అందించడానికి కృషి చేస్తున్నామని అధికారులు తెలిపారు. మండల ప్రజలకు సాగునీరు, త్రాగునీరు,అందించి నందుకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసిన కృత్తివెన్ను మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య.



# జ్వర పీడితులను పరామర్శిస్తున్న సిపిఐ నాయకులు

**లోపించిన పారిశుధ్యం**
**పట్టించుకోని అధికారులు**
**విష జ్వరాలతో వణుకుతున్న**
**ఎ.కొండూరు**
**పట్టించుకోని వైద్యాధికారులు**
**జ్వర పీడితులను ఆదుకోండి**



**ఎ.కొండూరు జూలై 14 (ఆంధ్రపత్రిక) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎకొండూరు మండలం లో విష జ్వరాలతో ప్రజలు అల్లాడుతుంటే పట్టించుకున్న నాధుడే లేడని సిపిఐ ఎ.కొండూరు మండల కార్యదర్శి మేకల డేవిడ్ ఆరోపించారు. ఆదివారం ఎ.కొండూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెలరోజుల నుండి మండలంలోని 21 గ్రామపంచాయతీల్లో 16 శివారు గ్రామాలు, తండాల్లో వైరల్ జ్వరాలు సోకి ప్రజలు మంచానికే పరిమితమయ్యారని, వేలాది రూపాయలు ఖర్చు చేసి ప్రైవేటు ఆర్ఎంపీ డాక్టర్ లను ఆశ్రయించి వైద్య చికిత్సలు పొందుతున్నారన్నారు. జిల్లా వైద్యాధికారులు కానీ,మండల వైద్యాధికారులు కానీ గ్రామాల్లో పర్యటించిన పాపన పోలేదని ఆయన తెలిపారు. ఆదివారం మండలంలోని మాధవరం పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీని సందర్శించి జ్వరంతో బాధపడుతున్న బాధితులను సిపిఐ పార్టీ బృందం పరామర్శించింది. ఈ సందర్భంగా డేవిడ్ మాట్లాడుతూ వైరల్ జ్వరాలు వల్ల ఇప్పటికే మండలంలో ముగ్గురు చనిపోయారన్నారు. ప్రతి ఇంటికి ఇద్దరు, ముగ్గురు చొప్పున జ్వర పీడితులు ఉన్నారని, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు కనీసం పట్టించుకోవడంలేదని జ్వర పీడితులు సిపిఐ బృందం దగ్గర తమ గోడును తెలిపారన్నారు.కూలినాలి చేసుకొని జీవించే మాకు ఇంటిల్లి పాది జ్వరాలతో మంచాన పడినా కనీసం పట్టించుకునే వారు లేరని జ్వర పీడితులు తెలిపి వాపోయారన్నారు.ఈ విషజ్వరం కీళ్ల నొప్పులు, ఒళ్ళు నొప్పులతో ప్రారంభమై ప్లేట్లెట్స్ కౌంట్ తగ్గిస్తుందన్నారు.జ్వరం తగ్గిన వెంటనే వింతగా ముక్కుపై నల్ల మచ్చలు ఏర్పడుతున్నాయని, ఒళ్లంతా వాపులు వస్తున్నాయని జ్వర పీడితులు తెలిపారన్నారు. గ్రామాల్లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక ఎక్కడ మురుగునీరు అక్కడే ఆగిపోయి దోమలు విపరీతంగా పెరిగి డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో నిద్రలేని రాత్రులు గడపడమే కాకుండా రోగాల బారిన పడుతున్నామని తెలిపి వాపోయారన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారిణి వెంటనే స్పందించి ఎ.కొండూరు మండలంలో వైద్య ఆరోగ్య శిబిరాలు ఏర్పాటుచేసి, ప్రతి గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహించి ఉచితంగా జ్వర పీడుతులకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించి వెంటనే జ్వర పీడితులను ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి మేకల డేవిడ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు



**ఎ.కొండూరు జూలై 14 (ఆంధ్ర పత్రిక)** రాష్ట్రవ్యాప్తంగా జులై 18వ తేదీ నుండి జులై 28వ తేదీ వరకు జరగనున్న జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తిరువూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త, ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ కార్యదర్శి మనుబోలు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎ.కొండూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే నిమిత్తం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ బృహత్తర కార్యక్రమాన్ని మూడు సంవత్సరాల క్రితం పవన్ కళ్యాణ్ ప్రారంభించార న్నారు.క్రియాశీలక సభ్యత్వం కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం జనసేన పార్టీకి క్రియాశీలకంగా జండా మోస్తున్న కార్యకర్తలను కాపాడుకునే ఉద్దేశంతో మూడు వసంతాలు పూర్తి చేసుకొని నాలుగో సంవత్సరం సభ్యత కార్యక్రమం మొదలవుతుందని ఆయన తెలిపారు. క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న జనసైనికుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ఏదైనా ప్రమాదంలో జనసేన కార్యకర్త మరణిస్తే ప్రమాద భీమా కింద ఐదు లక్షల రూపాయలు, ఏదైనా ప్రమాదం జరిగిన సందర్భంలో హాస్పిటల్ మెడికల్ ఖర్చుల నిమిత్తం 50 వేల రూపాయలు జనసేన పార్టీ ద్వారా అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. జూలై 18 న రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న నాలుగో విడత క్రియాశీలక సభ్యత్వాల లక్ష్యం 10 లక్షల సభ్యత్వాలని ఆ లక్ష్యాన్ని చేరుకోవడంలో మన తిరువూరు నియోజకవర్గ నుంచి కూడా భారీ స్థాయిలో క్రియాశీలక సభ్యత్వాలు నమోదుకావాలని నాలుగు మండలాల అధ్యక్షులకు, పట్టణ నాయకులకు శ్రీనివాసరావు దిశా నిర్దేశం చేశారు.ఈనెల 18వ తేదీ తో మొదలయ్యే కార్యక్రమం ఈనెల 29వ తేదీతో ముగుస్తుందని కావున నియోజకవర్గంలోని జనసైనికులు అందరూ ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకొని వారి కుటుంబానికి అండగా నిలవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎ.కొండూరు మండల ఉపాధ్యక్షులు పసుపులేటి సతీష్ ,కట్టాచలం, మండల ప్రధాన కార్యదర్శి కట్టా చలం, కార్యదర్శులు షేక్ ఫిరోజ్, సిద్దం శెట్టి రవీంద్ర , మరీదు శివ కృష్ణ, తోటపూలు హరీష్, రావుల కోటేశ్వరరావు , జనసేన పార్టీ సీనియర్ నాయకులు గూడవల్లి నరసింహారావు, వినయ్, సర్దార్, భూక్య శివ, ఎ.కొండూరు మండల కార్యవర్గ సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు మండల జనసైనికులు పాల్గొన్నారు.

## కాణిపాకం వరసిద్ధి వినాయకుని దర్శించుకున్న ఏపీ రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు



**ఐరాల జూలై, 14 (ఆంధ్రపత్రిక) :** ఐరాల మండలం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ డిజిపి తిరుమలరావు. ఆదివారం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దర్శనార్థం కుటుంబ సమేతంగా విచ్చేసిన రాష్ట్ర డి.జి.పి. సి.హెచ్. ద్వారక తిరుమల రావు కి పూలగుచ్చం ఇచ్చి ఘనస్వాగతం పలికిన చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికి స్వామివారి దర్శనం ఏర్పాటు చేశారు అనంతరం ఆశీర్వాదం మండలంలో పండితులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసిన ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, హరి మాధవరెడ్డి, రాష్ట్ర డిజిపి గా బాధ్యతలు స్వీకరించిన తరువాత చిత్తూరు జిల్లా కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దర్శనార్థం కుటుంబ సమేతంగా విచ్చేసిన రాష్ట్ర డిజిపి సి.హెచ్. ద్వారక తిరుమల రావుకి కాణిపాకం ఆలయం వద్ద సాదర స్వాగతం పలికిన ఎస్పీ, పోలీసు అధికారులు. కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఆలయం వెలుపల పత్రికా విలేకరుల తో డిజిపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు అనుకున్నది నెరవేరాలని, రాష్ట్రం లో ఎలాంటి ఆటంకాలు , శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా విఘ్నాలు తొలగిపోవాలని కాణిపాకం వినాయక స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది అన్నారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలందరికీ శాంతి భద్రతలు , సమర్థత ఉండాలని నేను అత్యంత ప్రాధాన్యతగా భావిస్తున్నాను. ఈ నేపథ్యంలో, పోలీసు శాఖను మరింత సమర్థవంతంగా మార్చడానికి పలు కీలక చర్యలు తీసుకుంటున్నాం.నేర పరిశోధనలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం పెంచుతూ, పోలీసు శాఖలో ఆధునిక సదుపాయాలు కల్పించడం జరుగుతోంది. ఈ క్రమంలో, సీసీ కెమెరాలు, డ్రోన్లు, డిజిటల్ ఫోరెన్సిక్ టూల్స్ వంటివి విస్తృతంగా ఉపయోగించబడతాయి.రాష్ట్రంలో పిల్లల , మహిళల భద్రతను మరింత పటిష్టం చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇందులో బాగంగా ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ లను రాష్ట్రమంతటా ఏర్పాటు చేస్తాం.రహదారి ప్రమాదాలను తగ్గించడానికి, రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతోంది. రోడ్లపై సీసీ కెమెరాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ వంటి సదుపాయాలను ఏర్పాటు చేసి, రోడ్డు నియమాలను కచ్చితంగా అమలు చేయడం జరుగుతుంది.ఎర్రచందనం స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ క్రమంలో, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ద్వారా స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపి ఎవరైనా పట్టుబడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఇతర రాష్ట్రాల నుండి వస్తున్న మద్యం, నాటు సార తయారి మరియు విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ క్రమంలో, చెక్ పోస్ట్ లను బలోపేతం చేస్తూ విస్తృతంగా వాహనాల తనిఖీలు, అనుమానాలు ఉన్న ప్రదేశాలలో దాడులు నిర్వహించడం జరుగుతుంది అన్నారు.ప్రజలు అందించే సహకారం మాకు చాలా కీలకం. మన రాష్ట్రం మరింత అభివృద్ధి చెందడంలో మీ అందరి సహకారం ఎంతో అవసరం. మనందరం కలసి శాంతి భద్రతలను కాపాడుకుంటూ, సమాజాన్ని మరింత భద్రంగా, సురక్షితంగా మార్చుకుందాం అని తెలియజేశారు.కాణిపాకం విచ్చేసిన డిజిపి కి ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎస్.ఆరిఫుల్లా, ఏ.ఆర్. అడిషనల్ ఎస్పీ జి.నాగేశ్వర రావు, ఏ.ఆర్. డి.ఎస్పీ మహబూబ్ బాష, ఎస్సీ , ఎస్టి సెల్ డి.ఎస్పీ విష్ణు రఘువీర్, డి.టి.సి. డి.ఎస్పీ శ్రావణ్ కుమార్ ,చిత్తూరు వెస్ట్ సీఐ రవి శంకర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో క్రియాశీలక

# సభ్యులుగా చేరండి

**రూ.5 లక్షల జీవిత బీమా, రూ.50 వేల ప్రమాద బీమా పొందండి**
**జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు, సెంట్రల్ ఆంధ్రా జోన్ కో – కన్వీనర్ బొళియశెట్టి శ్రీకాంత్ పిలుపు**



**మైలవరం, (కొండపల్లి), జూలై 14: (ఆంధ్రపత్రిక):** జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ నెల 18 నుంచి 28 వరకు జరగనున్న జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు, సెంట్రల్ ఆంధ్రా జోన్ కో – కన్వీనర్ బొళియశెట్టి శ్రీకాంత్ ఆదివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. జనసేన నాయకులు, జన సైనికులు, వీర మహిళలు వారి కుటుంబాలకు అండగా ఉండేందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రారంభించిన రూ.5 లక్షల జీవిత బీమా, రూ.50 వేల ప్రమాద బీమాతో కూడిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదులో భాగస్వామ్యం కావాలని కోరారు. సభ్యత్వ నమోదుకు ఆధార్ కార్డు, ఫొటో, మొబైల్ నెంబర్, నామిని పేరు, నామిని ఆధార్ కార్డుతో పాటు రూ.500 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రజలు జనసేన పార్టీలో సభ్యులుగా చేరేందుకు ముందుకురావాలని పిలుపునిచ్చారు.

## ఆర్మీ జవాన్ కుటుంబాన్ని పరామర్శించిన వల్లభనేని బాలసౌరి, కాగిత కృష్ణ ప్రసాద్



**పెడన, 14 జూలై (ఆంధ్రపత్రిక) :** ఆర్మీ జవాన్ సాదరబోయిన నాగరాజుని ఈ భరతభూమి ఎన్నటికీ మరవదని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి అన్నారు.ఆదివారం పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ తో కలిసి ఆర్మీ జవాన్ సాదరబోయిన నాగరాజు స్వగ్రామం చేవెంద్రలోని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు అనంతరం నాగరాజు చిత్రపటానికి పూలమాలు వేసిన అర్పించారు. ఈ సందర్భంగా నాగరాజు కుటుంబానికి అన్నివేళలా సహాయకారిగా ఉంటామని ఎంపి బాలశౌరి ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్‌లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త పంచకర్ల సురేష్ తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు

## మొహర్రం అన్నదానానికి జనసేన శ్రీకాంత్ వితరణ



**మైలవరం,(కొండపల్లి), జూలై 14 (ఆంధ్రపత్రిక) :** మొహర్రం పండుగను పురస్కరించుకుని నిర్వహించే అన్నదానం కోసం పంజా ముస్లింలకు జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు, సెంట్రల్ ఆంధ్రా జోన్ కో – కన్వీనర్ బొళియశెట్టి శ్రీకాంత్ ఆదివారం వితరణ గావించారు. ఖిల్లా రోడ్డులో పంజా ముస్లిం సోదరులకు రూ.2 వేలు, ప్రజా వైద్యశాల వద్ద పంజా ముస్లిం సోదరులకు రూ.2 వేలు, 150 కిలోల బియ్యం, 15 కిలోల మంచి నూనె డబ్బా అందజేశారు.

# ఉద్యోగుల సంక్షేమమే

# ముఖ్యమంత్రి ధ్యేయం




- అన్నివేళలా అందుబాటులో ఉంటాం
- ఎన్జీవో నేత ఎండి ఇక్బాల్ సేవలు స్ఫూర్తి దాయకం.
- ఏపీ ఎన్జీవో సంఘం పోరాటాలు ప్రశంసనీయం
- ఎండి ఇక్బాల్ పదవీ విరమణ కార్యక్రమంలో సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ
- మంత్రి కొలుసు పార్థసారథి



**విజయవాడ జూలై 14 (ఆంధ్రపత్రిక) ;** గత ఐదు ఏళ్లుగా ప్రభుత్వ ఉద్యోగులు అనుభవించిన మానసిక వేదనకు ముగింపు పలికిన వర్గాలలో ప్రభుత్వ ఉద్యోగులదే కీలక పాత్రని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా ఏపీ ఎన్జీవో సంఘం ప్రధాన కార్యదర్శిగా మూడు దశాబ్దాల పాటు పదవీ బాధ్యతలు నిర్వహించిన వ్యవసాయ శాఖ సూపరింటెంట్ గా రిటైర్మెంట్ తీసుకున్న ఎం. డి. ఇక్బాల్ పదవి విరమణ కార్యక్రమం జిల్లా సంఘ నేత ఎ. విద్యా సాగర్ ఆద్వర్యం లో ఆదివారం నగరంలోని శేష సాయి కళ్యాణ మండపంలో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో సానుకూలంగా ఉన్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ఎంతో అమూల్యమైన సేవలందిస్తున్న ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు పాలన ఉందని గుర్తు చేశారు. సమస్యలు ఏర్పడినప్పుడు ఎన్నో ప్రభుత్వాలతో ఏపీ ఎన్జీవో సంఘం నిర్వహించిన ఉద్యమాలు ప్రశంసనీయమన్నారు. అతి త్వరలో గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘ నేతలతో సమావేశం నిర్వహించేందుకు కూడా ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుందని తెలిపారు.తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామమోహన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవో సంఘం ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించిన ఎండి ఇక్బాల్ చాలా కార్య దక్షత కలిగిన నాయకుడన్నారు. గత రెండు దశాబ్దాలుగా తనకు పరిచయం ఉన్న వ్యక్తిగా ఆయన వ్యవహార శైలి, సామరస్య పూర్వక వాతావరణంలో ప్రభుత్వం ఉన్నతాధికారులతో చర్చలు జరపడంలో ఎంతో పరిణతి కనబరిచేవారన్నారు. ఉద్యోగ సంఘ నాయకుడిగా ఆయన సంపూర్ణంగా విజయవంతం అయ్యారన్నారు. ఒక మంచి నాయకుడికి కావలసిన అన్ని లక్షణాలు ఉన్న ఇక్బాల్ వంటి నాయకులను మనం భవిష్యత్తులో చూడలేమన్నారు. మధ్య నియోజకవర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగులు కోరుతున్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ ప్రభుత్వంలో ఉద్యోగుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలో ఉద్యోగులకు శుభవార్త చెప్తారన్నారు. ఐదేళ్ల పీడకలను మరిచిపోయి సంక్షేమం, అభివృద్ధి సమాన స్థాయిలో నిర్వహించేందుకు ఉద్యోగులు సిద్ధం కావాలన్నారు. ఉద్యోగుల హితం కోరుకునే తమ ప్రభుత్వం ఉద్యోగులతో స్నేహపూర్వక అనుబంధం కోరుకుంటోంద న్నారు. ఉద్యోగులు కూడా ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని, ఆశలను నెరవేరేలా చంద్రబాబు నాయుడు పాలన ఉంటుందన్నారు.

ఏపీ ఎన్జీవో సంఘం మాజీ నాయకులు, శాసనమండలి మాజీ సభ్యులు పరుచూరి అశోక్ బాబు మాట్లాడుతూ ఒక మాజీ ఉద్యోగ నాయకుడిగా ఉద్యోగుల సమస్యలు తనకు తెలిసినంతగా మరెవ్వరికి తెలియదన్నారు. ఉద్యోగులకు హక్కుగా రావలసిన ప్రతి ప్రయోజనాన్ని అందజేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక శాఖ అధికారులతో ఇప్పటికే సమీక్షించారన్నారు. ఆర్థిక పరిస్థితులు సరిదిద్దేంత వరకు ఉద్యోగులు ప్రభుత్వానికి సహకరించాలన్నారు. గత ప్రభుత్వంలో కోల్పోయిన ప్రతి హక్కును ఉద్యోగులు తిరిగి పొందేందుకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. ప్రభుత్వంలో ఎవరు ఉన్నారనే దానితో సంబంధం లేకుండా ఏపీ ఎన్జీవో సంఘం నిర్వహించిన ఎన్నో పోరాటాలలో తాను కూడా భాగస్వామి కావడం గర్వంగా భావిస్తున్నానన్నారు

ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవో సంఘం అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ మాట్లాడుతూ పదవి విరమణ పొందిన ఎం. డి. ఇక్బాల్ తో కలిసి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రెండున్నర దశాబ్దాలకు పైగా వివిధ పోరాటాలలో కలిసి పనిచేయటం తన జీవితంలో ఒక మధురమైన జ్ఞాపకంగా ఉంటుందన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఎన్జీవో సంఘ నేతలుగా తాము ఉద్యోగుల ప్రయోజనాలే పరమావధిగా పనిచేశామన్నారు. ఇక్బాల్ వంటి చిత్తశుద్ధి కలిగిన నాయకులను భవిష్యత్తు తరాలు స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలన్నారు. కార్యక్రమం అనంతరం అతిథులు ఇక్బాల్ దంపతులను ఘనంగా పూలమాలలతో సత్కరించారు.కార్యక్రమంలో ఏపీఎన్జీవో రాష్ట్ర సంఘ సహాధ్యక్షుడు దస్తగిరి రెడ్డి, ఎన్జీవో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.వి. రమణ, షరీఫ్,గుంటూరు జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు,ఒంగోలు జిల్లా అధ్యక్షుడు శరత్, నెల్లూరు జిల్లా అధ్యక్షుడు పెంచలరావు, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్, పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్ ఎ. సాంబశివరావు,4వ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్, పశుసంవర్ధక శాఖ ఉద్యోగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, కదిరి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శోభన్ బాబు, రాష్ట్ర పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు కె. వెంకటేశ్వర్లు, రవాణా శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రఘుబాబు, సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంసీదాస్, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జానీ బాష, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ హరికృష్ణ, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి రమేష్, గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్నెంట్ వెంకటేష్, డెమొక్రటిక్ పిఆర్టీయు రాష్ట్ర సంఘ అధ్యక్షులు డి శ్రీనివాస్, సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సుందరయ్య, పిఎఓ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హరినాథ్ బాబు తదితరులతో సహా రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాలకు చెందిన శాశ్వత ఉద్యోగులు, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదివాసి హక్కుల పోరాటానికి సంఘీభావం తెలియచేయండి

**విజయవాడ,జూలై 14 (ఆంధ్రపత్రిక) ;**భారత దేశంలోని ఆటవి ఖనిజ సంపద ఆదివాసులను అడవుల నుండి తరిమేసి లేదా చంపేసి కార్పోరేట్ లకు కట్టబెట్టే లక్ష్యంతో చేసే ప్రభుత్వ చర్యలు గర్హనీయమని ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక పేర్కొంది.ఆదివారం గాంధీ నగర్ స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆదివాసీ హక్కుల పరిరక్షణ సన్నాహ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడు ఆదివాసీ హక్కుల సన్నాహ కమిటి ఆధ్వర్యంలో చత్తీస్ ఘడ్ ,ఒరిస్సా, ఆదివాసిలపై హక్కుల జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ లో ఆదివాసుల పరిరక్షణకై కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఆపరేషన్ కగర్ ను ఆపివేయాలని ఆదివాసుల హక్కుల పోరాట సంఘీభావ వేదిక కన్వీనర్ చిలక చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.అనంతరం సినియర్ జర్నలిస్ట్ భరద్వాజ మాట్లాడుతూ అభివృద్ధి పేరిట దోపిడి జరుగుతుందన్నారు.రామాయణం అంటే రాముడు బాట అని రాముడు చేసింది వనవాసం కాదని అడవిని ఆక్రమించడానికే అన్నారు.ఈ సందర్భంగా ఈకమిటీ సభ్యులు పలు తీర్మానాలు చేశారు.కోస్తా జిల్లాల్లో మేధావి వర్గానికి,సామన్య ప్రజలకు చైతన్య పరిచి అదే ప్రమాదం అన్ని వర్గాలకు ఇది సంభవించే అవకాశం ఆదివాసిల పై జరుగుతున్న దమన కాండను వివరించాలని కమిటీ తీర్మానం చేసింది.ఆంధ్రప్రదేశ్ లో ఆదివాసుల పరిరక్షణకై ఐక్య వేదిక ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ లో జిల్లా కమిటీ లు వేయాలని కమిటీ తీర్మానం చేసింది.విజయవాడలో ధర్న కార్యక్రమం రాయలసీమ, ఉత్తరాంధ్ర ,కోస్తాలో విజయవాడ మినహాయించి మరో చోట సదస్సుల ఏర్పాటు,20పేజీల తో ఆదివాసుల పై ఎందుకు ప్రభుత్వం ఆదివాసుల రహితంగా చేయాలనుకుంటుది అనే అందరికి అర్ధమైయ్యే విధంగా బుక్ లెట్ ను ప్రచరించాలని సమావేశంలో తీర్మ నించారు.ఆదావాసులకు సంఘిభావాంగా మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు,మాజీ వ్యవసాయ శాఖా మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరావులు కార్యక్రమంలో సహకారం అంద చేస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో ఎపిసిఎల్సి రాష్ట్ర నాయకులు,చిట్టి బాబు,న్యాయవాది ఆంజనేయులు, మిషక్కు కాంతి,కొండా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మేరీమాత పుణ్యక్షేత్రంలో

# అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

### గుణదల మేరీమాత పుణ్యక్షేత్రంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రత్యేక ప్రార్థనలు

**విజయవాడ,జూలై 14 (ఆంధ్రపత్రిక) ;** గుణదల మేరీమాత పుణ్యక్షేత్రంలో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు.తూర్పు నియోజకవర్గ పరిధిలోని గుణదల మేరీమాత పుణ్యక్షేత్రం పరిసర ప్రాంతాల్లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆదివారం ఉదయం పర్యటించారు. గుణదల చర్చిలోని పెద్దలతో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అక్కడి పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రార్ధన కార్యక్రమంలో పాల్గొని రెవరెండ్ ఫాధర్ ఏలేటి విలియం జయరాజు నుంచి ఆశీర్వచనాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ గుణదల మేరీ మాత పుణ్యక్షేత్రం దేశంలో రెండో అతిపెద్ద పుణ్యక్షేత్రమని చెప్పారు. గుణదల పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు ఏ ఇబ్బందులు కలుగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా గుణదల పుణ్యక్షేత్రం ఆవరణలో నిర్మాణం జరుపుకుంటున్న చర్చికి ప్రభుత్వం తరుపున కూడా సహాయం అందేలా చూస్తానని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హామీ ఇచ్చారు. గుణదల మేరీమాత దయతో ఈ సమస్యలన్నింటిని తాను పరిష్కరిస్తానని చెప్పారు. ఫిబ్రవరి 9,10,11 తేదిల్లో ప్రతి ఏడాది జరిగే మేరీమాత తిరునాళ్ళల్లో భక్తులకు ఏ విధమైన ఇబ్బంది కలుగకుండా అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పించేలా చూస్తానని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. బస్టాండ్, రైల్వే స్టేషన్ నుంచి గుణదల పుణ్యక్షేత్రానికి భక్తులు రావడానికి ప్రత్యేకంగా రవాణా సౌకర్యం, పుణ్యక్షేత్రం పరిసర ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం చేయాల్సిందిగా గుణదల పుణ్యక్షేత్రం దైవజనులు తనను కోరారని చెప్పారు. ఈ సమస్యలను సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రెక్టార్ రెవరెండ్ ఫాధర్ ఏలేటి విలియం జయరాజు, నువ్వల విజయరాజు, నందిపాటి దేవానంద్, కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, దాసరి గాబ్రియేలు, బటిష్ఠ, గుమ్మడి రవికుమార్, కృష్ణప్రసాద్, కోటేశ్వరరావు, పడాల గంగాధర్, దాసరి శిలువప్రసాద్, ఎస్.అబ్రహం తదితరులు ఉన్నారు.








కీలక నామినేటెడ్ పదవి రేసులో

## బర్మా ఫణి బాబు..?



**నూజివీడు, జూలై 14 (ఆంధ్రపత్రిక) ;** నూజివీడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బర్మా ఫణి బాబుకు జనసేన అధిష్టానం కీలకమైన నామినేటెడ్ పదవిని నూజివీడు నియోజకవర్గం తరపున ఇవ్వనున్నట్లు జనసేన వర్గాలు తెలియజేస్తున్నాయి.. జనసేన పార్టీ నూజివీడు నియోజకవర్గంలో బలోపేతం అవ్వడానికి ఆర్థికంగా, సామాజికంగా పార్టీని సమన్వయం చేసుకుంటూ ఎన్డీఏ కూటమి పొత్తులో భాగంగా ఎమ్మెల్యే సీటు రాకపోయినా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కూటమి అభ్యర్ధి గెలుపుకు బర్మా ఫణి బాబు మరియు జనసైనికులు పూర్తిస్థాయిలో పనిచేయడంతో నూజివీడు నియోజకవర్గంలో కూటమి గెలుపులో కీలకపాత్ర పోషించారు.. ఆయన రాజకీయ చరిత్ర చూసుకుంటే మెగా కుటుంబం పై అభిమానంతో 2009లో చిరంజీవి పెట్టిన ప్రజారాజ్యం పార్టీలో చేరి నూజివీడు నియోజకవర్గ వ్యాప్తంగా అనేక సేవ కార్యక్రమాలు చేసి ప్రజారాజ్యం ఎమ్మెల్యే సీటు కోసం పోటీలో ఉన్నా కూడా అప్పటి ప్రజారాజ్యం పార్టీ నుండి సీటు వేరే వారికి ఇవ్వడంతో ప్రజారాజ్యం పార్టీలో ఉంటూ ప్రజారాజ్యం కాంగ్రెస్ లో విలీనం అయ్యాక వేరే పార్టీలోకి వెళ్లకుండా స్తబ్దుగా ఉండి పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీలో మెగా కుటుంబం పై అభిమానంతో మరల రాజకీయ అరంగేట్రం చేసి జనసేనలో చేరి నియోజకవర్గంలో జనసేన పార్టీకి ఆర్థికంగా వెన్నుదన్నుగా ఉన్నారు.. జనసేన అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఎమ్మెల్యే సీటు తనకి ఇవ్వకపోయినా కూటమి గెలుపుకు బర్మా ఫణి బాబు కృషి చేశారని అలాంటి వ్యక్తికి నామినేట్ పదవి ఇచ్చి తగిన గౌరవం ఇవ్వాలని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.. మరి జనసేన అధిష్టానం బర్మా ఫణి బాబుకు మంచి గుర్తింపు ఉన్న నామినేటెడ్ పదవి ఇస్తుందని జన సైనికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు..

## సీఎం చంద్రబాబుకి పాలాబీషేకం




**నూజివీడు, జూలై 14 (ఆంధ్రపత్రిక) ;** రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక పథకాన్ని అమలులోకి తీసుకువచ్చిన నేపథ్యంలో నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రు లు నారా లోకేష్, కొలుసు పార్థసారధి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞత లు తెలిపిన గ్రామ భవన నిర్మాణ కార్మికులు మరియు తెలుగుదేశం, జనసేన బిజెపి నేతలు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పొట్లూరి సత్యనారాయణ, క్వారీ వెంకట్రావు, భవన నిర్మాణ కార్మికుల నూజివీడు పట్టణ మరియు మండల అధ్యక్షులు తోట వెంకటరావు మరియు భవన నిర్మాణ కార్మికులు, టిడిపి ,జనసేన ,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## 'దిల్ సే కరో బాత్, భగవాన్ కే సాథ్' కాంపైన్‌ను ప్రారంభించిన ఐటిసి మంగల్ దీప్




**విజయవాడ, జూలై 14 (ఆంధ్రపత్రిక) ;** భారతదేశపు ప్రీమియర్ అగర్ బత్తి బ్రాండ్ ఐ టి సి మంగల్దీప్ తమ కొత్త, 'దిల్ సే కరో బాత్, భగవాన్ కే సాథ్' (మనస్ఫూర్తిగా భగవంతునితో మాట్లాడండి) ను అనగా 'భగవంతుడ్ని మీకు సన్నిహితమైన వ్యక్తిగా చేయండి' అని అర్థం ఇచ్చే తమ కాంపైన్ ను ప్రకటించింది. ఈ విలక్షణమైన కాంపైన్ భగవంతునితో తమకు గల దైవిక సంబంధాన్ని సంబరం చేస్తుందని కాంపైన్ విడుదల గురించి ఐటీసీ మ్యాచెస్ – అగరబత్తి బిజినెస్ (ఎంఎబీ) ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ గౌరవ్ తయాల్ అన్నారు, . ఇది మనస్ఫూర్తిగా సంభాషణలు చేసే ఇద్దరు సన్నిహిత వ్యక్తుల మధ్య ఉన్న సంబంధంలాగా మనుష్యులు భగవంతునికి మధ్య సంబంధాన్ని ఉదాహరిస్తుందన్నారు. ఈ కాంపైన్ తో, బ్రాండ్ కొత్త స్థానం అనుసరిస్తుందనీ, దీనిలో విభిన్నమైన జీవితాలు, సంస్కారాలు, నమ్మకాలు, ఆధ్యాత్మికత, భక్తిని వ్యక్తీకరించే మార్గాలు ఉంటాయన్నారు.ఈ కాంపైన్ ను లక్ష్యభరితమైన ప్రేక్షకుల వద్దకు తీసుకువెళ్లడానికి, ఓగిల్వి ఇండియా ద్వారా చిత్రీకరించబడిన కొత్త యాడ్ ను ఐ టి సి మంగల్దీప్ విడుదల చేసిందన్నారు.ఈ కాంపైన్ గురించి ఓగిల్వి ఇండియాలో గ్రూప్ క్రియేటివ్ డైరెక్టర్ రాజేష్ మణి మాట్లాడుతూ తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, అరుణాచల్ ప్రదేశ్, కేరళ రాష్ట్రాల్లో 10 జులైన నుండి ప్రసారమయ్యే ఫ్లాగ్ షిప్ టీవీసీ (యాడ్) విడుదల చేసిందన్నారు. ఈ కొత్త స్థానం గురించి ప్రచారం చేయడానికి సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ కార్యకలాపాలను ఏర్పాటు చేశామని చెప్పారు.

## విజయోత్సవ ర్యాలీ






**కైకలూరు, జూలై 14 (ఆంధ్రపత్రిక) ;** ఏలూరుజిల్లా కైకలూరు మండలం కైకలూరు CNR గార్డెన్స్ నుంచు తాలూకా సెంటర్ వరకు విజయోత్సవ ర్యాలీలో పాల్గొని అనంతరం CNR గార్డెన్స్ లో అభినందన సభలో పాల్గొన్న రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖమాత్యులు డా. కొలుసు పార్ధసారధి, రాష్ట్ర భూగర్భ గనులు మరియు ఎక్సైజ్ శాఖమాత్యులు కొల్లు రవీంద్ర, ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్ట మహేష్ కుమార్, కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్, గుడివాడ మాజీ శాసనసభ్యులు రావి వెంకటేశ్వరావు, చింతలపూడి మాజీ శాసనసభ్యులు గంట మురళి, మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు మరియు NDA నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రపత్రిక

జిల్లాలకు విలేఖరులు కావలెను

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన
ఏకైక దినపత్రిక - స్థాపితం - 1914

గుంటూరు, బాపట్ల, ఒంగోలు జిల్లాలోని
నియోజకవర్గాలకు
మరియు మండలాల వారిగా
విలేఖర్లు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
9849998069, 8639287624

# పర్యాటక ఆక్వా రంగం అభివృద్ధికి చర్యలు



**బాపట్ల నుండి నిజాంపట్నం హార్బర్‌కు బోటు ప్రయాణం**

**పర్యాటక రంగానికి అనువైన ప్రాంతం**



**బాపట్ల, జులై 14 ఆంధ్రపత్రిక :** బాపట్ల జిల్లా నిజాంపట్నంలో పర్యాటక రంగం, ఆక్వా రంగం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. సూర్యలంక ఆదర్శనగర్ బ్రిడ్జి వద్ద నుంచి నిజాంపట్నం హార్బర్ వరకు బకింగ్ హామ్ కెనాల్ లో 14 కిలోమీటర్ల మేర మోటరైజ్డ్ బోట్ లో జిల్లా కలెక్టర్ ఆదివారం విస్తృతంగా పర్యటించారు. మత్స్యకారుల వేట ప్రక్రియ, స్థితిగతులు, నిజాంపట్నం హార్బర్ నిర్మాణ పనులు, ఆక్వా పార్కు ప్రతిపాదిత అభివృద్ధి ప్రాంతాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. హార్బర్ లో బోట్లు నిలుపుదల చేసే జెట్టి, మత్స్య సంపద గ్రేడింగ్ చేసే ప్రాంతాలను ఆయన పరిశీలించారు మత్స్య శాఖ అధికారులు, మత్స్యకారులతో ఆయన మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సముద్రంలోని వనరులు అందుబాటులోకి తెచ్చి మత్స్య సంపదను అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. పర్యాటక రంగం అభివృద్ధికి చాలా అనువైన ప్రాంతం అని ఆయన చెప్పారు. పర్యాటక రంగ అభివృద్ధికి అన్ని వనరులు అందుబాటులో ఉండగా మడ అడవుల పరిశీలన కొరకు వచ్చామన్నారు. 192 ఎకరాలలో ఆక్వా పార్కు అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. పార్కు అందుబాటులోకి వస్తే ఈ ప్రాంతం ఎంతో ప్రాచుర్యం పొందుతుందని వివరించారు. 100 ఎకరాల భూమి పార్కు కొరకు కేటాయించేలా ప్రభుత్వం నుంచి అధికారిక అనుమతి రావాల్సి ఉందన్నారు. ఈ అంశంపై రెవెన్యూ మంత్రితో మాట్లాడామని, ఆయన సానుకూలంగా స్పందించి తక్షణమే అంగీకారం తెలిపారన్నారు. అనుమతి రాగానే అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్దేశాలను అనుసరించి అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. నిజాంపట్నం హార్బర్ లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, 2.5 హెక్టార్ల అటవీ భూమిని భూ సేకరణ చేయాల్సి ఉందన్నారు. అలాగే గుంటూరు జిల్లా దుర్గికి 90 ఎకరాలు ఇస్తే 100 ఎకరాలు బాపట్ల జిల్లాలో వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.

బాపట్ల జిల్లాలో బీచ్ ల వద్ద మరణాలు పూర్తిగా అరికట్టేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అన్నారు. ఇప్పటికే ఆయా తీర ప్రాంతాలలో పర్యటించి వారి పరిస్థితులను అధ్యయనం చేస్తున్నామన్నారు. మత్స్యకారుల స్థితిగతులను పరిశీలించామన్నారు. తుపాను వంటి పర్యావరణ విపత్తుల సమయంలో మత్స్యకార గ్రామాల నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలించామన్నారు. మత్స్యకార గ్రామాలలో నివాసాలు, వారి జీవనశైలి, ఆ కుటుంబాల ఆరు సుభిక్షంగా జీవించే పరిస్థితులు కల్పించనున్నామన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడటమే ముఖ్య ఉద్దేశంగా యంత్రాంగం పనిచేస్తుందన్నారు. బాపట్ల జిల్లా తీర ప్రాంతం సరిహద్దులను పరిశీలించామని ఆయన వివరించారు. మత్స్యకారుల అనుభవాలను గుర్తించామని ఆయన తెలిపారు. ఆయన వెంట మత్స్యశాఖ జిల్లా అధికారి పి సురేష్, బాపట్ల ఆర్డీఓ జి రవీందర్, మత్స్య శాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.

### ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి

# ఉన్నత స్థాయికి ఎదగాలి

**ఆక్స్ఫర్డ్ ఐఐటి జేఈఈ అకాడమీ నూతన బ్యాచ్ ప్రారంభం**




**గుంటూరు, జులై 14(ఆంధ్రపత్రిక):** ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదవటం ద్వారా జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అవకాశం ఉంటుందని ఒక ప్రత్యేక ప్రణాళికతో చదవడం ద్వారా విద్యార్థి ముందుకు సాగాలని ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థల అధినేత ఫ్రాన్సిస్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఐఐటి, జేఈఈ అకాడమీకి సంబంధించిన నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం సందర్భంగా ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్రాన్సిస్ రెడ్డి మాట్లాడుతూ ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థలలో జేఈఈ, ఐఐటి అకాడమీ ప్రారంభించిన మొదటి సంవత్సరంలోని 1500 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందటం చాలా శుభపరిణామం అని తమను నమ్మి తమ విద్యాసంస్థల్లో విద్యార్థులను చేర్చిన తల్లిదండ్రుల నమ్మకానికి తగ్గట్టుగా ప్రత్యేక విద్యా బోధన ద్వారా ప్రతి ఒక్కరూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అవసరమైన ప్రతి అంశాలను కూడా ప్రణాళికతో అందిస్తామని తెలియజేశారు. విద్యార్థులకు ఒత్తిడితో విద్యాబోధన కాకుండా స్నేహపూర్వక వాతావరణంలో ప్రత్యేక ప్రణాళికతో విద్యార్థి కి చదువు అంటే కష్టం కాకుండా ఇష్టపడే విధంగా విద్యాబోధన అందించటమే ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల లక్ష్యమని అన్నారు. ముఖ్యంగా ఫ్రెషర్స్ డే వేడుకలలో నిర్వహించడం ముఖ్య ఉద్దేశం అనేక ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులు అందరినీ ఒకరికి ఒకరు పరిచయం పాటు అందరు కలిసికట్టుగా ఉండేందుకు మంచి వాతావరణాన్ని ఏర్పాటు చేయటమే లక్ష్యం అన్నారు. రానున్న రోజుల్లో ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల్లో జేఈఈ, ఐఐటిలో అత్యున్నత స్థాయి ర్యాంకులు సాధించడమే లక్ష్యంగా ఒక ప్రణాళిక బద్ధమైన విద్యా బోధన ముందుకు సాగుతామని మంచి అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీతో విద్యాబోధన అందించనునట్లు వారు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### మానవ జీవన విధానం మెరుగు పడాలంటే

# హేతుబద్ధ ఆలోచన అవసరం



**బాపట్ల, జులై 14 ఆంధ్రపత్రిక :** మానవ జీవన విధానం మెరుగు పడాలంటే హేతుబద్ధ ఆలోచన అవసరం అని తెలంగాణ హేతువాద సంఘం ఉపాధ్యక్షులు షేక్.నబీ సాహెబ్ అన్నారు. బాపట్ల ఎన్ జి వో హోం లో భారత హేతువాద సంఘ 93 వ వార్షిక మహాసభలు, ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘ 23 వ ద్వైవార్షిక మహాసభల సందర్భంగా రెండవరోజు ఆదివారం హేతువాద మానవవాద అధ్యయన తరగతులు ప్రారంభమయ్యాయి.కార్యకారణ అవగాహనతో నిర్ణయాలు చేస్తూ నిత్య జీవన విధానాన్ని మెరుగు పరచుకోవాలన్నారు.ఇదే అంశం మీద ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా హేతువాద సంఘ అధ్యక్షులు కె.వి.సత్యనారాయణ ప్రసంగిస్తూ మనుషులు సహజంగా హేతుబద్ధ ఆలోచన కలవారన్నారు.మత విశ్వాసాల ప్రభావం వల్ల ఆలోచించ లేకపోతున్నారన్నారు.ఏమిటి, ఎలా ,ఎందుకు లాంటి ప్రశ్నలు వేసుకుని సమాధానాలను రాబట్టి ,ఆ వాస్తవాల ఆధారంగా జీవన విధానాన్ని మెరుగుపరచుకోవాలన్నారు.“ భౌతికవాస్తవిక వాదం – విశ్వతత్వం” అంశం మీద భారత హేతువాద సంఘ అధ్యక్షులు డా” గుమ్మా వీరన్న ప్రసంగిస్తూ ఈ విశ్వం భౌతిక వాస్తవికం అన్నారు.విశ్వం నియమబద్ధంగా పరిణమిస్తుందన్నారు.విశ్వానికి ఆది అంతం లేవన్నారు.పదార్థాన్ని సృష్టించలేం, నాశనం చేయలేం అన్నారు.ఈ విశ్వం స్వయం కారణం అన్నారు. విశ్వ తత్వాన్ని, పరిణామాన్ని అవగాహన చేసుకోవడానికి భౌతిక వాస్తవిక వాదం దారి చూపుతుందన్నారు.అనంతరం విశ్వతత్వం మీద డా” బాలనాయుని ప్రసంగిస్తూ నియమబద్ధ విశ్వ పదార్థం శక్తిగా మారుతుందన్నారు.విశ్వం శూన్యం నుంచి రాలేదన్నారు.విశ్వ పరిణామంలో నూతన నిర్మాణం వచ్చినప్పుడల్లా నూతన లక్షణాలు వ్యక్తం అవతాయన్నారు.అకారణంగా విశ్వంలో ఏ సంఘటన కూడా జరగదన్నారు.కార్యకారణ అవగాహన పెంచుకోవాలన్నారు.వుశ్వ పరిణామాన్ని అవగాహన చేసుకుంటే దాన్ని మన స్వేచ్ఛకోసం మార్చుకోవచ్చున్నారు.

### స్వేచ్ఛ సమానత్వం సోదర భావాలు

# ఫ్రెంచ్ మహా విప్లవం నినాదాలు



**బాపట్ల, జులై 14 (ఆంధ్రపత్రిక) :** స్వేచ్ఛ సమానత్వం సోదర భావం ఫ్రెంచ్ మహా విప్లవం నినాదాలుగా ప్రపంచాన్ని భారతదేశంలో సహా ప్రభావితం చేశాయని జనవిజ్ఞాన వేదిక నాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి అన్నారు. ఊరూరా జన విజ్ఞానం కార్యక్రమంలో భాగంగా వెదుళ్ళపల్లి చైతన్య భవన్లో నెల నెల జరిగే సమీక్షా సమావేశం కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో ఫ్రెంచ్ విప్లవం ప్రపంచానికి నేర్పిన పాఠాలుపై జరిగిన సమీక్ష సమావేశానికి చీరాల అభ్యుదయ బావాల వేదిక అధ్యక్షులు బక్క జయరామి రెడ్డి అధ్యక్ష వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఈ జులై 14న 235 ఏళ్ల క్రితం 1789లో ఫ్రాన్స్ లో వేలాదిమంది సామాన్య ప్రజలు లూయి మహారాజు యెక్క బాస్టిల్ కోటను బ్రద్దలు చేసిన ఆ దేశ ప్రజలు స్వేచ్ఛ సమానత్వం సోదర భావాలను నినదించారు. వాల్టేర్, రూసో వంటి మహనీయులు గొప్ప గ్రంథాలను రచించారు. ఆ మహోన్నత పదాలే ప్రపంచం లోని ప్రజాస్వామ్యం సమానత్వం భావాలకు ఊపిరులు ఊదాయి. ఆ మహోన్నత ఫ్రెంచ్ విప్లవం, అనంతర అమెరికా రష్యా అనంతరం డాక్టర్ విప్లవాల ప్రభావంతోనే భారత స్వాతంత్రోద్యమం అనంత రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రచనలకు స్ఫూర్తినిచ్చాయని అని అన్నారు. ఈ కార్యక్ర మంలో నరేంద్ర, కావూరి శ్రీనివాసరెడ్డి, కె.వి.నారాయణ ఎస్ కే సుభాని, డివి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

### మంచి ఆరోగ్యకర జీవితానికి

# పరుగు మంచి ఆయుధం

**పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



**గుంటూరు : జులై 14(ఆంధ్రపత్రిక):** పరుగు, జీవితం రెండు ఒక్కటేనని, ముందుకు సాగిపోవాలి కానీ, ఆగిపోకూడదని గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఆదివారం డీయన్ఐ సంస్థ ఆధ్వర్యంలో 5కే రన్ను ఎమ్మెల్యే గళ్ళా మాధవి జెండా ఊపి ప్రారంభించారు. ఈ 5 కే రన్ నవభారత్ నగర్ నుండి విద్యా నగర్ కొరిటెపాడు, లక్ష్మీపురం, గార్డెన్స్, గుజ్జనగుండ్ల మీదుగా నవ భారత్ నగర్‌కు చేరుకుంది. అనంతరం బెలూన్లను గాలిలోకి వదిలారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యినందుకు చాలా ఆనందంగా ఉంది. ఎవరి ఆరోగ్యం వారి చేతిలో ఉంటుందని, మెడిసిన్‌కు దూరంగా ఉండాలంటే వాకింగ్, రన్నింగ్, యోగా చేయాలన్నారు. ఒక మంచి ఆరోగ్యక రమైన జీవితానికి నడక పరుగు అనేది చాలా ముఖ్యమని దీని ద్వారా మంచి ఆరోగ్యం పెంపకం మాత్ర మే కాకుండా శారీరక మానసికంగా అభివృద్ధి చెందటానికి అవకాశం ఉంటుందని అన్నారు. మితమైన ఆహారం తీసుకోవాలని, ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని, ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండాలంటే ప్రతిరోజు వ్యాయామం చేయాలని సూచించారు.

### బ్రాహ్మణ జాతిని, సాంప్రదాయాలను అవమానించే వారిపై

# ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



**అమరావతి: జులై 14(ఆంధ్రపత్రిక):** బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ నిర్వహించిన సమావేశంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గత పది సంవత్సరాల నుంచి బ్రాహ్మణ జాతి పై కక్షపూరితంగా కించపరుస్తూ అవమానిస్తూ కొంతమంది ఇరు తెలుగు రాష్ట్రాల్లో కొన్ని విదేశీ సంస్థల కింద పనిచేస్తూ బ్రాహ్మణ జాతిని సనాతన ధర్మాన్ని మంటగలిపే ప్రక్రియ వైసిపి అధిష్టానం ఆధ్వర్యంలో చేపట్టారని వారిలో ముఖ్యంగా కంచె ఐలయ్య హైదారాబాద్, భైరి నరేష్ తెలంగాణలో, కత్తి పద్మారావు,పొన్నూరు పైలా దాస్ పార్వతీపురం, రామదేవర దాస్ చిత్తూరు, లాంటి వాళ్ళు బ్రాహ్మణ సనాతన ధర్మ వ్యతిరేకులుగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ సభ్య సమాజంలో అల్లకల్లోలం సృష్టిస్తూ లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం తీసుకువస్తున్నారని వీరి వెనుక ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, వైసిపి పార్టీ, కొన్ని వైష్ణవ పీఠాదిపతులు, విదేశీ సంస్థలు ఉండి బ్రాహ్మణ సమాజాన్ని, స్మార్త ఆగమాన్ని కించపరుస్తూ దేవీ, దేవతలను దూషిస్తూ తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని, ఈ దేశంలో ఒక బ్రాహ్మణ జాతిని నిర్మూలిస్తే సనాతన ధర్మ సాంప్రదాయాలు కనుమరుగు చేయొచ్చనే కుట్రతోనే ఈ వ్యవహారా లన్నీ చేస్తూ పోతున్నారని, ఎవరు ఎన్ని కుట్రలు చేసిన బ్రాహ్మణ జాతిని సనాతన ధర్మాన్ని సాంప్రదాయాలను భారతదేశంలో నిర్మూలించ లేరని అది ఎవరి వల్ల సాధ్యం కాదని ఈ దేశంలో రుజువు అయిందని, గతంలో అనేకమంది విదేశీ, పరమత రాజులు, మేధావులు కవులు, రచయితలు ఎన్నో కుట్రలు చేసిన బ్రాహ్మణ జాతి మనుగడు పు సనాతన ధర్మానికి ఎటువంటి నష్టము కష్టము కలగలేదని భవిష్యత్తులో కూడా కలగదని శ్రీధర్ తెలియజేశారు. గతంలో కంచ ఐలయ్య, కత్తి పద్మారావు వెనుక కమ్యూనిస్టు పార్టీ నేతలు, విదేశీ క్రిస్టియన్,ముస్లిం సంస్థలు బ్రాహ్మణ జాతి నిర్మూలనే ధ్యేయంగా వారికి జీతాలు ఇచ్చి పోషించాయని ఇప్పుడు వైష్ణవ పెట్టుడు పీఠాలు, వాటి పీఠాధిపతులు కలసి పైలాదాస్, రామ దేవరదాస్ తదితర వ్యక్తులను ఎంచుకొని బ్రాహ్మణ జాతిపై, సనాతన ధర్మాలపై సోషల్ మీడియాలలో విషం కక్కిస్తున్నారని, దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, గతంలో ఇటువంటి వ్యక్తులైన కంచ ఐలయ్య, కత్తి పద్మారావు లాంటి వారిపై తాము పోరాటాలు చేసి వారి నోళ్లు మూయించామని, ఇప్పుడు కొత్తగా మన్యం జిల్లా నుంచి పైల దాస్, చిత్తూరు జిల్లా నుంచి రామదేవరదాస్ లాంటి వ్యక్తులు తయారయ్యారని ఇది ఎంత మాత్రం సభ్య సమాజంలో కరెక్ట్ కాదని, అన్ని కులాలు మతాలు కలిసి మెలిసి జీవిస్తున్న ఈ సమాజంలో బ్రాహ్మణ జాతిని నిర్మూలనే ధ్యేయంగా కొన్ని విదేశీ క్రిస్టియన్, ముస్లిం సంస్థల ఆధ్వర్యంలో ఈ వైష్ణవ పీఠాల కింద ఈ వ్యక్తులు పనిచేస్తున్నారని, వాటికి ఎన్నో ఆధారాలు వద్ద ఉన్నాయని తెలుగు రాష్ట్రాల్లో ఉన్న క్రిస్టియన్, ముస్లిం, హిందూ సమాజం మధ్య విభేదాలు సృష్టించేందుకు ఈ పీఠాలు, ఈ వ్యక్తులు విదేశీ ఆర్థిక సంబంధాలతో పని చేస్తున్నారని, కొత్తగా ఎన్నికైన రాష్ట్రల ప్రభుత్వాల మీద ఇలాంటి వివాదాల ద్వారా డిఫెన్స్ లో పడేయడానికి కుట్ర పన్నారని, వీటిపైన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని శ్రీధర్ డిమాండ్ చేశారు. తక్షణమే ఇటువంటి వారిపైన తక్ష ణమే చర్యలు తీసుకుని సమాజంలో లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం రాకుండా, కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య ఉద్యమాలు వచ్చే ప్రమాదం ఉందని శ్రీధర్ హెచ్చరించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బ్రాహ్మణ సమాజం మిగిలిన వర్గాలను కలుపుకొని దీని పైన ఎక్కడికక్కడ ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్లాలని, చట్టపరంగా పోలీసు కేసులు నమోదు చేయించాలని, బ్రాహ్మణ సమాజం సభ్య సమాజంతో కలిసి సమిష్టిగా ఉద్యమాలు చేయాలని శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అర్చక సేవా సంఘ రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రామలింగేశ్వర శాస్త్రి, ఎండపల్లి శబరి, వంగవీటి చైతన్య, చిలుమూరు ఫణి, వడ్డమాను ప్రసాదు తదితర బ్రాహ్మణ నాయకులు పాల్గొన్నారు.

### జై భీమ్ మాలల కమ్యూనిటీ భవనాన్ని

# సందర్శించిన చిత్తూరు ఎంపీ పిఏ



**కొరిశపాడు, జూలై 14(ఆంధ్రపత్రిక):** ఆదివారం ప్రకాశం జిల్లా తాళ్లూరు మండలం గంగవరం పంచాయతీ సోమవరప్పాడు గ్రామం నందు ఉన్నటువంటి శ్రీ గుంటి గంగమ్మ దేవస్థానం నందు నిర్మిస్తున్నటువంటి జై భీమ్ మాలల కమ్యూనిటీ భవనాన్ని సందర్శించిన చిత్తూరు ఎంపి కందిమల్ల వరప్రసాద్ పిఏ రాజేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీతో మాట్లాడి జై భీమ్ మాలల కమ్యూనిటీ భవనానికి ఎంపీగారి సహాయ సహకారాలు అందించేలాగా కృషి చేస్తానని తెలిపారు. అలాగే భవనం పూర్తయిన తర్వాత తాను సొంతంగా అంబేద్కర్ విగ్రహాన్ని తన సొంత ఖర్చుతో బహుకరిస్తానని తెలియజేశారు వారికి మా జై భీమ్ మాలల అన్నదాన సత్రం కమిటీ తరపున ధన్యవాదాలు తెలుపుతూ ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ప్రకాశం జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, పులి వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# రెటినోపతి పట్ల అప్రమత్తత అవసరం

**డాక్టర్ రాచపల్లి కల్పనా రెడ్డి నేత్ర వైద్య శస్త్ర చికిత్స నిపుణులు**



**గుంటూరు, జులై 14(ఆంధ్రపత్రిక):** మధుమేహం మన దేహం లోని ప్రతి అవయవంపై ప్రభావం చూపుతుందని రక్తంలో అసాధారణ షుగర్ శాతంను నిర్లక్ష్యం చేసిన కారణంగా చూపును కోల్పోతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంటుందని డాక్టర్ అగర్వాల్స్ ఐ హాస్పిటల్ నేత్ర వైద్య శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ రాచపల్లి కల్పనా రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక బ్రాడీపేటలోని ఎస్ హెచ్ ఓ భవనంలో ఎస్ హెచ్ ఓ హైపర్ టేన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా నిర్వహించిన రెటినోపతి ఉచిత పరీక్షా శిబిరం శాస్త్రీయ అవగాహన సభ లో డాక్టర్ కల్పనా రెడ్డి పాల్గొని ప్రసంగించారు.సభకు సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు, అధ్యక్షులు డాక్టర్ టి. సేవ కుమార్ అధ్యక్షత వహించారు. డాక్టర్ కల్పనా రెడ్డి ప్రసంగాన్ని కొనసాగిస్తూ కంటి వెనుక భాగంలో 10 పొరలతో నిర్మితమైన రెటీనా ఉంటుందని రక్తంలోని షుగర్ శాతం అసాధారణంగా ఉండడం ను,ఈ అసాధారణతలలో కూడా హెచ్చుతగ్గులు ఉండడం వల్లనే అత్యంత సున్నితమైన రక్తనాళాలలో అసాధారణ మార్పులు చోటు చేసుకుంటాయి అన్నారు. రక్తనాళాలుసన్నబడి పోవడం, బలహీనపడటం ,కొవ్వు పదార్థాలు పేరుకుపోవడం వంటి కారణాలవల్ల రక్తప్రసరణకు అంతరాయం ఏర్పడు తుందన్నారు. రక్త సరఫరా మెరుగు పరిచేందుకు కొత్త రక్తనాళాలు ఉద్భ విస్తాయన్నారు. అయితే ఇవి బలంగా ఉండమని చాలా బలహీనంగా ఉంటాయన్నారు. మధుమేహ బాధితుల్లో రెటీనాలో వచ్చిన ఈ విధమైన మార్పులనే” డయాబెటిక్ రెటినాపతి”గా పేర్కొంటారన్నారు. అధిక రక్తపోటుగల వారిలో కూడా రెతినొపతి వస్తుందని దీన్ని హైపర్ టెన్సివ్ రెటినోపతీ అంటారన్నారు. ప్రారంభ దశలోనే రేటినోపతినిగుర్తించవచ్చును అన్నారు. సున్నిత రక్తనాళాలు చిట్లి రక్తస్రావం జరిగినప్పుడు గానీ, కంటి లోపల రెటీనా భాగం విడిపోయి రెటీనల్ డీటెచ్మెంట్ కు గురైనప్పుడు గానీ హఠాత్తుగా చూపును కోల్పోవడం జరుగుతుందన్నారు. రెటీనోపతీని రెటీనోస్కోపీ పరీక్ష ద్వారా నేత్ర వైద్య నిపుణులు గుర్తిస్తారన్నారు. కొందరికి రెటినల్ యాంజియోగ్రామ్, అక్యులర్ కంప్యూటర్ టో మోగ్రఫీ వంటి పరీక్షలు అవసరం కావచ్చును అన్నారు. రేటినోపతిని గుర్తించిన స్థాయిని, తీవ్రతను బట్టి అనేక రకాల చికిత్స పద్ధతులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎవరికి ఏ చికిత్స అవసరమో నేత్ర వైద్య నిపుణులు నిర్ణయిస్తారన్నారు. మధుమేహంను గుర్తించిన వెంటనే రెటినోపతి పరీక్ష చేయించుకోవడం మంచిదన్నారు. రక్తంలో షుగర్ శాతం పూర్తిగా సాధారణ స్థాయిలో ఉన్న కూడా ప్రతి ఆరు నెలలకు ఒకసారి రెటినో పతి పరీక్షలు చేయించుకోవాలన్నారు. సభలో పాల్గొన్న మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పావులూరి రమేష్ మాట్లాడుతూ తమ సంస్థ నేత్ర పరిరక్షణ శిబిరాలతో పాటు నేత్రదాన ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యావంతులు చైతన్యవంతులై నేత్రదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. సభాధ్యక్షులు డాక్టర్ టి సేవ కుమార్ మాట్లాడుతూ మధుమేహం ,అధిక రక్తపోటు బాధితులలో కంటిచూపు పరిరక్షణ లక్ష్యంగా ప్రతి ఆరు నెలలకు ఒక సారి సంవత్సరంలో జనవరి, జూలై నెలలో డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ సహకారంతో ఉచిత రెటినోపతిపరీక్ష శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు .అధిక బిపి, మధుమేహం బాధితులు ఈ అవకాశాలను ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి కే.సతీష్ బాబు, కోశాధికారి టీ.వి సాయిరాం, సిహెచ్. శివాజీ ,సిహెచ్ లక్ష్మీ సామ్రాజ్యం,డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ పి.ఆర్.ఓ డి సుధాకర్, సిబ్బంది ఎస్ .రూప సి.హెచ్.జోష్నా రెడ్డి, టి శివప్రసాద్, టి కృష్ణ, ఎస్ హెచ్ ఓ సిబ్బంది పాల్గొన్నారు.

# పెడనలో ఎన్డీఏ కూటమి ఆత్మీయ సమావేశం



**పెడన, జూలై 14(ఆంధ్రపత్రిక):** పెడన నియోజకవర్గం తోటముల ది పెడన ఫంక్షన్ హాల్ నందు ఎన్ డి ఏ కూటమి ఆత్మీయ సమావేశం నిర్వహించి కార్యక్రమంలో పాల్గొన్న మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి, పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు బంగాళాఖాతంలో అల్పపీడనం

(మొదటిపేజీ తరువాయి)

అమరావతి వాతావరణ కేంద్రం తెలిపిన వివరాల ప్రకారం రేపు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడబోతోంది. దీని ప్రభావంతో రానున్న ఐదురోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయి. కొన్ని ప్రాంతాల్లో సాధారణ వర్షపాతం.. మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు కురుస్తాయని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. రాష్ట్రమంతటా నైరుతి రుతుపవనాలు నైరుతి రుతుపవనాలు బలపడి రాష్ట్రమంతటా విస్తరించివున్నాయి. రేపు ఏర్పడే అల్పపీడనం విశాఖపట్నం–భువనేశ్వర్ మధ్య తీరాన్ని తాకుతుంది. రాయలసీమ, ఉత్తరాంధ్ర, మధ్యాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయి. ఈశాన్య అస్సోం నుంచి వాయువ్య బంగాళాఖాతం వరకు ప్రస్తుతం రెండు ద్రోణులు కొనసాగుతుండటంతో సోమ, మంగళవారాల్లో కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయి. రాయలసీమలో తేలికపాటి జల్లులు, ఏలూరు, గుంటూరు, బాపట్ల, పల్నాడు, కోన సీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, ప్రకాశం, చిత్తూరు, నంద్యాల జిల్లాల్లో మోస్తరు వానలు పడతాయి. ఈ జిల్లాల్లో తేలికపాటి జల్లులు విశాఖపట్నం, కడప, కర్నూలు, విజయనగరం, అనకాపల్లి, కృష్ణా, ఎన్టీఆర్, శ్రీకాకుళం, అన్నమయ్య, సత్యసాయి జిల్లాల్లో ఆదివారం, సోమవారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, పార్వ తీపురం మన్యం, అన్నమయ్య, కడప జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. అల్పడీన ద్రోణి ప్రభావంతో తెలంగాణలో కూడా వర్షాలు కురవనున్నాయి. జగిత్యాల, సిరిసిల్ల, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, భూపాలపల్లి, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ అయింది.

# అండగా ఉంటాం..

(మొదటిపేజీ తరువాయి)

స్పందించారు. వేధింపులకు గురైన వ్యక్తిని గుర్తించినట్లు తెలిపారు. ఎస్ఆర్ఎస్ఐ తెదేపా బృందం బాధితుడిని సంప్రదిస్తుందని చెప్పారు. కేంద్రం సహకారంతో బాధితుడిని ఏపీకి తీసుకొస్తామన్నారు. కువైట్లో దుర్భర జీవితం గడుపుతున్నామని ఇటీవల ఓ తెలుగు కార్మికుడు కన్నీటి పర్యంతమయ్యాడు. సాయం చేయకపోతే చావే దిక్కంటూ వీడియోలో గోడు వెల్లబోసుకున్నాడు. దీంతో తాజాగా స్పందించిన లోకేశ్ ఆయన్ను ఆంధ్రప్రదేశ్‌కు తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతు న్నట్లు చెప్పారు.

# బిజెపి అధ్యక్షుడు ఎవరు?

(మొదటిపేజీ తరువాయి)

పూర్తయింది. అయితే 2024, జూన్ వరకు ఆయన పదవి కాలాన్నీ పొడిగించారు. దీనిని మళ్లీ పొడిగించనున్నారని సమాచారం. గుజరాత్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన జేపీ నడ్డాను.. ఆ సభలో బీజేపీ పక్ష నేతగా నియమించారు. అలాగే మోదీ కేబినెట్‌లో ఆరోగ్య, రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ మంత్రిగా ఆయనకు కీలక భాధ్యతలు కట్టబెట్టారు. ఇక ఆగస్ట్ 1వ తేదీ నుంచి బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎన్నిక కోసం ప్రక్రియ ప్రారంభం కానుంది.అందులోభాగంగా జిల్లా, రాష్ట్ర యూనిట్లలో పార్టీ బలోపేతం కోసం సభ్యత్వ నమోదు ప్రక్రియ మొదలవుతుంది. అది సెప్టెంబర్ 1 నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకు కొనసాగుతుంది. అనంతరం సెప్టెంబర్ 16 నుంచి సెప్టెంబర్ 30 వరకు క్రియాశీల సభ్యత్వ నమోదు ప్రచారం నడుస్తుంది. ఆ తర్వాత క్రియాశీల సభ్యత్వ నమోదు పరిశీలన అక్టోబర్ 1 నుంచి 15 వరకు సాగనుంది. మరో వైపు భారతీయ జనతా పార్టీ నిబంధనల ప్రకారం.. పార్టీలోని ప్రతి ఒక్కరు 9 ఏళ్లకొక్కసారి సభ్యత్వ నమోదును రెన్యువల్ చేయించుకోవాల్సి ఉంటుంది.దీంతో ప్రధాని మోదీతోపాటు పార్టీ జాతీయ అధ్యక్షుడు మొదలుకొని ప్రతి ఒక్కరు తమ తమ సభ్యత్వ నమోదును రెన్యువల్ చేయించుకోనున్నారు. ఇక నవంబర్ 1 నుంచి నవంబర్ 15వ తేదీ వరకు మండల ప్రెసిడెంట్ల ఎన్నికలను నిర్వహించనుంది. ఆ తర్వాత నవంబర్ 16 నుంచి 30వ తేదీ వరకు జిల్లా అధ్యక్ష ఎన్నికలు జరుగనున్నాయి. అనంతరం పార్టీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలు నిర్వహించనున్నారు.అలా రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన వారంతా పార్టీ జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోనున్నారు. అంటే డిసెంబర్ 1వ తేదీ అనంతరం జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జరగనుంది. ఇంకోవైపు సెప్టెంబర్‌లో జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అనంతరం ఈ ఏడాది చివర లేకుంటే వచ్చే ఏడాది తొలినాళ్లలో మహారాష్ట్ర, ఝార్ఖండ్, హరియాణ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఈ ఎన్నికల పూర్తయ్యే వరకు బీజేపీ అధ్యక్షుడిగా జేపీ నడ్డానే కొనసాగనున్నారనేది సుస్పష్టమైంది.

# మణిపూర్‌లో మరోసారి కాల్పులు

(మొదటిపేజీ తరువాయి)

చెందిన అజరుకుమార్ ఝా( 43)గా గుర్తించామని పోలీస్ అధికారి తెలిపారు. అతని తలపై బుల్లెట్ గాయాలయ్యాయని, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడని అన్నారు. దాడిలో భద్రతా సిబ్బంది వాహనం ధ్వంసమైందని చెప్పారు.శనివారం రాత్రి కూడా గ్రామంలో తుపాకీ శబ్దాలు వినిపించాయని ఓ అధికారి తెలిపారు. దాడి అనంతరం మోంగ్‌బంగ్‌లో అదనపు భద్రతా బలగాలను మోహరించినట్లు వెల్లడించారు.

# రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం అవసరం

(మొదటిపేజీ తరువాయి)



సాధించవచ్చనే దానిపై ప్రధాన చర్చ జరిగిందని ఏక్‌నాథ్ షిండే తెలిపారు. ఈ భేటీలో కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, మహారాష్ట్ర పీడబ్ల్యూడీ మంత్రి దాదా భుసే, శిండే తనయుడు, ఎంపీ శ్రీకాంత్ షిండే ఉన్నారు. ఇరువురు ముఖ్యమంత్రుల మధ్.య దాదాపు అరగంట పాటు చర్చలు జరిగినట్లు సమాచారం. ఇరు రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ రంగంలో అవకాశాల విస్తరణ అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది.

# రాజ్యాంగాన్ని రక్షించాలి

(మొదటిపేజీ తరువాయి)

'సంవిధాన్ హత్యా దివాస్'గా జరుపుకోవాలని కేంద్రం నిర్ణయించింది.ప్రస్తుతం దీనిపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ దీన్ని తీవ్రంగా ఖండించింది. గత 10 ఏళ్ల నుంచి కేంద్రంలోని బీజేపీ అనధికారికంగా ఎమర్జెన్సీని విధించిందని ఆరోపించాయి. పవిత్రమైన రాజ్యాంగానికి హత్య అనే పదాన్ని జోడించడంపై కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.ఇదిలా ఉంటే కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి పీ చిదంబరం ఎమర్జెన్సీని ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్ఏఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. "బిజెపి ఎందుకు 18 లేదా 17 వ శతాబ్దానికి తిరిగి వెళ్లడం లేదు? ఈ రోజు నివసిస్తున్న భారతీయులలో 75 శాతం మంది 1975 తర్వాత జన్మించారు. ఎమర్జెన్సీ పొరపాటు మరియు దానిని ఇందిరా గాంధీ అంగీకరించారు. ఎమర్జెన్సీని అంత సులువుగా విధించకుండా ఉండేందుకు రాజ్యాంగాన్ని సవరించాం." అని అన్నారు. ఒక వేళ అటల్ బిహారీ వాజ్‌పేయి ఆ పరిస్థితుల్లో ఉంటే ఎమర్జెన్సీని విధించేవారని చెప్పారు. 50 ఏళ్ల తర్వాత ఎమర్జెన్సీ హక్కులు, తప్పులపై చర్చించడం ఏంటని, గతం నుంచి గుణపాఠాలు నేర్చుకున్నామని చెప్పారు. బీజేపీ గతాన్ని మరిచిపోవాలని అన్నారు. కేంద్రం 'సంవిధాన్ హత్యా దివాస్' ప్రకటించిన తర్వాత ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్లు కావస్తున్న తరుణంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఎమర్జెన్సీ సమయంలో బాధల్ని అనుభవిస్తూ, రాజ్యాంగంపై దాడి చేసిన వారిని వ్యతిరేకించిన వారి త్యాగాలను గుర్తు చేసుకునేందుకు దీనిని ప్రకటించినట్లు ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. ఇటీవల కాలంలో ఇండియా కూటమి నేతలు 'రాజ్యాంగాన్ని రక్షించాలి' అని నినాదాలు చేస్తుండటం, ముఖ్యంగా రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని చేతబూని ప్రమాణస్వీకారం చేయడంపై బీజేపీ కౌంటర్‌గా ఈ సంవిధాన్ హత్యా దివాస్‌ని ప్రకటించినట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# అనంత్ అంబానీ పెళ్లిలో ఏపీ యూట్యూబర్ అత్యుత్సాహం

**ముంబై,జూలై 14 :** దేశీయ పారిశ్రామిక దిగ్గజం, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అధినేత ముఖేష్ అంబానీ– నీతా అంబానీ తనయుడు అనంత్ అంబానీ– రాధికా మర్చంట్ వివాహ రిసెప్షన్ శుభ్ ఆశీర్వాద్ కార్యక్రమం.. ముంబైలోని జియో వరల్డ్ సెంటర్‌లో ఘనంగా ముగిసింది. నూతన వధూవరులను ఆశీర్వదించడానికి దేశ, విదేశాల నుంచి రాజకీయ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాలకు చెందిన సెలెబ్రిటీలు, క్రికెటర్లు దీనికి హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, పలువురు కేంద్రమంత్రులు, పలు రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులు ఇందులో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన భార్య భువనేశ్వరి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. ఈ శుభ్ ఆశీర్వాద్ కార్యక్రమానికి హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వదించారు. ముఖేష్ అంబానీ– నీతా అంబానీ వారికి ఘనస్వాగతం పలికారు. పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మరికొందరు సహచర మంత్రులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే సమయంలో ఏపీకి చెందిన ఓ యూట్యూబర్ అత్యుత్సాహాన్ని ప్రదర్శించాడు. ఎలాంటి అనుమతులు, ఆహ్వానం లేనప్పటికీ.. జియో వరల్డ్ సెంటర్‌లో ప్రవేశించగలిగాడు. అనంత్ అంబానీ– రాధికా మర్చంట్ వివాహానికి హాజరయ్యాడు. ముంబై విరార్‌కు చెందిన మరో వ్యక్తి కూడా అక్రమంగా ప్రవేశించాడు. వారిద్దరినీ పోలీసులు అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేశారు.

# ట్రంప్‌పై కాల్పుల ఘటన..

(మొదటిపేజీ తరువాయి)

అధ్యక్షుడు జో బైడెనన్ను కంటే బాగా ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. ట్రంప్ అధ్యక్షుడిగా గెలిచేందుకు 70శాతం అవకాశాలున్నట్లు అంచనా వేసింది. అంతేకాకుండా ప్రచారానికి విరాళాలు పెరిగినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి.తనపై బుల్లెట్లు దూసుకొచ్చినా ఆయన భయపడలేదు. పైకి లేచి 'ఫైట్.. ఫైట్ అంటూ నినాదాలు చేశారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఆయన ఆత్మస్థైర్యంతో మరింత ప్రజాభిమానాన్ని సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. ట్రంప్కు మద్దతు తెలుపుతూ నెట్టింట కామెంట్లు గుప్పిస్తున్నారు.కాగా.. అమెరికాలో ఈ ఏడాది నవంబరులో అధ్యక్ష ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా అధ్యక్ష రేసులో దిగిన ట్రంప్ విజయం కోసం తీవ్రంగా యత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే పెన్సిల్వేనియాలోని బట్లర్లో ఏర్పాటు



చేసిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతుండగా ఓ భవనంపై నక్కిన దుండగుడు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో మాజీ అధ్యక్షుడి కుడి చెవికి గాయమైంది. వేగంగా స్పందించినందుకు అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది. ఆయన్ను కాపాడారు.అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ పై పెన్సిల్వేనియాలోని బట్లర్ కౌంటీలో కాల్పులు జరగడం తెలిసిందే. ఈ కాల్పుల్లో ట్రంప్ చెవి పక్కన తీవ్ర గాయమైంది. చికిత్స అనంతరం ట్రంప్ డిశ్చార్జి అయినట్టు తెలుస్తోంది. దీనిపై ట్రంప్ కుమార్తె ఇవాంకా ట్రంప్ స్పందించారు. "ఇవాళ బట్లర్ కౌంటీలో జరిగిన విచక్షణ రహితమైన హింసలో గాయపడిన మా నాన్న కోసం, ఇతర బాధితుల కోసం ప్రార్థించిన వారికి, ప్రేమాభిమానాలు చూపించిన వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఇవాళ ఎంతో వేగంగా స్పందించి, సరైన నిర్ణయాలు తీసుకున్న సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లకు, ఇతర భద్రతా అధికారులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం. ఈ కష్ట సమయంలో దేశం కోసం ప్రార్థనలు కొనసాగిస్తాను. ఇప్పుడే కాదు ఎప్పటికీ నిన్ను ప్రేమిస్తూనే ఉంటాను నాన్నా" అంటూ ఇవాంకా ట్రంప్ ట్వీట్ చేశారు.

# విశాఖపట్నంకు మరో శుభవార్త

(మొదటిపేజీ తరువాయి)

ఇటీవలే విశాఖపట్నంలో పర్యటిం చిన సందర్భంగా డిజైన్‌కు సంబంధించి కొన్ని మార్పు చేర్పులను అధికారులకు సూచించారు. స్తంభాల చుట్టుకొలత పెంచడం తోపాటు కొన్నింటిని అదనంగా నిర్మించడం, వంతెనల పొడవు, వెడ్పుల్లో మార్పులు చోటుచేసుకోనున్నాయి. మెట్రోకు ఉపయోగపడేలా విశాఖ నగరంలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ 12 ఫ్లైఓవర్లను నిర్మించబోతోంది. ఈ ఫ్లైఓవర్లకు అనుగుణంగా డిజైన్ లో మార్పుచేర్పులుండాలని ఏపీ మెట్రోరైలు కార్పొరేషన్ ఎండీ యూజేఎం రావుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. దీంతో మెట్రోకు సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక లోకొన్ని మార్పులు చేయబోతున్నారు. మెట్రోకు రెండింటికీ ఉపయోగపడేలా నిర్మాణాలు చేపట్టబోతున్నారు. వంతెనలను నిర్మించిన తర్వాత మళ్లీ వంతెనలు నిర్మిస్తే ఇబ్బందులు తలెత్తుతాయి కాబట్టి ఈ విధంగా నిర్ణయం తీసుకున్నారు. వైసీపీ హయాంలో 140 కిలోమీటర్ల వైసీపీ హయాంలో విజయవాడలో ఉన్న మెట్రో కార్యాలయాన్ని విశాఖకు తరలించారు. ఈ ప్రాజెక్టుపై 2017లో అప్పటి టీడీపీ ప్రభుత్వం ప్రీబిడ్ నిర్వహించగా ఐదు సంస్థలు ఆసక్తి చూపించాయి. ఎస్సెల్ ఇన్ ఫ్రా కన్సార్టియం ఫైనాన్షియల్ బిడ్ దాఖలు చేయగా.. తర్వాత ఎన్నికలు రావడం.. వైసీపీ అధికారంలోకి రావడంతో ఈ ప్రక్రియ మొత్తం ఆగిపోయింది. 2019లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ ప్రభుత్వం అనకాపల్లి నుంచి భోగాపురం వరకు 140 కిలోమీటర్లు మెట్రో నిర్మించాలని డీపీఆర్ మార్చింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది వరకు 46 కిలోమీటర్ల మేరకు ముందుగా మెట్రో నిర్మాణం చేపట్టి, తర్వాత భోగాపురం విమానాశ్రయానికి విస్తరించాలనే యోచనలో ఉంది.

# క్షమాపణ చెప్పండి

(మొదటిపేజీ తరువాయి)

నిరుద్యోగుల కోసం పోరాటం చేస్తున్నవారి గురించి చేసిన వ్యాఖ్యలను, సీఎం ఉపసంహరించుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోనందునే, నేడు ప్రభుత్వంపై తెలంగాణ యువత భగ్గుమంటోందన్నారు. వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి, నిరుద్యోగ యువతకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అలాగే గ్రూప్–2, గ్రూప్–3 ఉద్యోగాల సంఖ్య పెంచాలని కోరారు. పెద్ద పోస్ట్‌కే టార్గెట్ పెట్టిన పడగొడతామంటే.. నిలబెడతామంటూ వస్తున్నారు: ఆ నేతపై రేవంత్ సంచలనం ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న రేవంత్‌రెడ్డి.. అధికారంలోకి వచ్చి 7 నెలలు గడుస్తున్న తరుణంలో ఎన్ని ఉద్యోగాలిచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అవసరమైతే వాయిదా తీర్మానంతో శాసనసభను స్తంభింపజేసేందుకు కూడా వెనుకాడమని హెచ్చరించారు. నిరుద్యోగులకు న్యాయం జరిగేదాకా వారికి అండగా ఉంటామన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు నిరుద్యోగులు తెలంగాణ యువతను రెచ్చగొట్టి అధికారం దక్కించుకున్నారని ఎక్స్ వేదికగా కేటీఆర్ విమర్శించారు. నిరుద్యోగులకు అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చి ఇప్పుడు నిరుద్యోగులను మోసం చేస్తుందని కాంగ్రెస్ సర్కారుపై మండిపడ్డారు. నిరుద్యోగులకు మోసపూరిత మాటలు చెప్పిన ఇద్దరికీ రాజకీయ ఉద్యోగాలు వచ్చాయని, వీళ్ల బతుకులు మాత్రం మారడం లేదన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న కాంగ్రెస్, ఏడు నెలలు గడిచినా ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదని కేటీఆర్ ధ్వజమెత్తారు.

# తెలంగాణలో 6 వేల పోస్టులతో మరో డీఎస్సీ

**హైదరాబాద్, జూలై 14 (ఆంధ్రపత్రిక):** తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క డీఎస్సీపై కీలక ప్రకటన చేశారు. తెలంగాణలో ఇదే చివరి డీఎస్సీ కాదు, మరిన్ని తెస్తామన్నారు. త్వరలో ఐదు వేల నుంచి ఆరు వేల పోస్టులతో మరో డీఎస్సీ ఉంటుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. రాష్ట్రం తెచ్చుకున్నదే యువతకు ఉద్యోగాల కోసమని తెలిపారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. మూడు నెలల్లో 30 వేల మందికి నియామకపత్రాలు ఇచ్చామని తెలిపారు. మిగిలిన ఉద్యోగాలు ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. 11 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. అధికారంలోకి రాగానే 16 వేల ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నట్లు గుర్తించామని వెల్లడించారు. 19,717న మంది



ఉపాధ్యాయులకు పదోన్నతులు, 34 వేల మందిని బదిలీలు చేసినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. మరో వైపు, జులై 11 నుంచి డీఎస్సీ హాల్ టికెట్లు అందుబాటులోకి ఉంచామని, ఇప్పటికే 2,00,500 మంది హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. డీఎస్సీని పకడ్బందీగా నిర్వహిస్తామన్నారు డిప్యూటీ సీఎం భట్టి. త్వరలో పోస్టుల సంఖ్యతో నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. డీఎస్సీకి అభ్యర్థులు కొన్ని నెలలుగా సిద్ధం అవుతున్నారని, అందుకే జులై 18 నుంచి ఆగస్టు 5 వరకు పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యావ్యవస్థ బలోపేతం, పేద విద్యార్థులకు మంచి విద్యనం దించాలని డీఎస్సీ ప్రకటించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వివరించారు.

# తెరుచుకున్న రత్న భాండాగారం తలుపులు..

(మొదటిపేజీ తరువాయి)

సిబ్బంది రంగంలోకి దిగి ఈ ప్రక్రియ చేపట్టింది. 46 ఏళ్ల తరవాత మళ్లీ భాండాగారాన్ని తెరవడం ఆసక్తికరంగా మారింది. ఆలయంలో సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందుగానే ఏర్పాట్లు చేశారు అధికారులు. ఆభరణాలను లెక్కింపు ప్రక్రియనంతా డిజిటలైజ్ చేయనున్నారు.నిధిని మరో చోటకు తరలించేందుకు ఆరు భారీ చెక్క పెట్టెలు తీసుకెళ్లారు.ఒడిశా హైకోర్టు మాజీ జడ్జ్ బిశ్వనాథ్ రథ్, శ్రీ జగన్నాథ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ అరబింద పాఢీతో పాటు ఏఎస్ఐ సూపరింటెండెంట్ లోపలికి వెళ్లారు. వీళ్లతో పాటు నలుగురు ఆలయ సహాయకులూ వెళ్లినట్టు అధికారులు వెల్లడించారు. ఈ భాండాగారం తలుపులు తెరిచే ముందు "ఆజ్ఞ" పేరుతో ప్రత్యేకంగా ఓ పూజా కార్యక్రమం నిర్వహించారు. డిజిటల్ డాక్యుమెంటేషన్ తరవాత లోపలి నిధిని వేరే చోటకు తరలించనున్నారు. 1978లో తొలిసారి ఈ భాండాగారాన్ని తెరిచారు. ఆ సమయంలో లోపల ఉన్న సంపదను లెక్కించేందుకు 70 రోజుల సమయం పట్టింది. బంగారం, వెండితో పాటు వజ్రాలనూ గుర్తించారు. వీటన్నింటిని లెక్కించి ఓ జాబితా రూపొందించారు. ఈ సారి లోపలి సంపదను లెక్కించేందుకు ఎన్ని రోజుల సమయం పడుతుందోనన్న ఉత్కంఠ కొనసాగుతోంది. అసలు లోపల ఏమున్నాయన్న ఆసక్తీ పెరుగుతోంది. అయితే..అక్కడి ఆభరణాలన్నింటినీ పెట్టెల్లో భద్రపరిచేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. మరమ్మతులు పూర్తయ్యేంత వరకూ వాటిని వేరే చోట ఉంచాలని నిర్ణయించారు.గదిలో విషనాగులు ఉంటాయని, నాగ బంధనం ఉందని రకరకాల ప్రచారాలు జరిగాయి. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు తీసుకుంది. స్నేక్ క్యాచర్స్ని అందుబాటులో ఉంచింది. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరిగినా వెంటనే చికిత్స అందించేందుకు వీలుగా వైద్యులనూ తీసుకెళ్లింది. అంతకు ముందు ఈ తలుపులు తెరిచేందుకు అనుసరించాలని తేల్చిచెప్పింది. ఈ ఎస్ఓపిపై ఆలయ కమిటీ కూడా ఆమోదం తెలిపింది. ఈ ఆదేశాల మేరకే ప్రక్రియను కొనసాగించారు. అంతకు ముందు ఈ గది తాళం గురించి కూడా పెద్ద ఎత్తున వివాదం తలెత్తింది. ఒరిజినల్ కీ మిస్ అవడంపై బీజేపీ తీవ్రంగా మండి పడింది. అయితే..తమ వద్ద డూప్లికేట్ తాళం ఉందని వెల్లడించింది. అనవసరంగా రాజకీయం చేయొద్దని విమర్శించింది. ఇప్పుడు బీజేపీయే అధికారంలోకి రావడం వల్ల పూరి జగన్నాథ ఆలయంలోని ఈ మిస్టరీని ఛేదించే పనిలో పడింది.

# దేశంలో పెరిగిన నిరుద్యోగం

(మొదటిపేజీ తరువాయి)

రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) నివేదికను ప్రస్తావిస్తూ.. నిరుద్యోగంపై బూటకపు కథనాలను వ్యాప్తి చేసేవారిని ఈ నివేదిక మాట లాడకుండా చేసిందని ప్రధాని మోడీ ప్రకటించిన సంగతి తెలిసిందే. నాలుగేళ్లలో 8కోట్ల ఉద్యోగాలను కల్పించామన్న ప్రధాని మోడీ ప్రకటనపై ఖర్గే పైవిధంగా స్పందించారు."నేషనల్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ (ఎన్ఆర్ఏ)ని ప్రకటించేటపుడు మీరు ఏమి చెప్పారో ఇప్పుడు నేను మీకు గుర్తు చేయాలనుకుంటున్నాను. కోట్ల మంది యువకులకు ఎన్ఆర్ఏ ఓ వరం ఆగస్టు 2020లో మీరు చెప్పారు. ఈ సాధారణ అర్హత పరీక్ష బహుళ పరీక్షల అవసరాన్ని తొలగిస్తుంది, మరియు సమయం, వనరులను ఆదా చేసుంది. ఇది పారదర్శకతను కూడా పెంచుతుంది" అని ప్రధాని మోడీనుద్దేశించి ఖర్గే పేర్కొన్నారు.ప్రధాని మోడీకి మూడు ప్రశ్నలు సంధించారు. "నాలుగేళ్లలో ఎన్ఆర్ఐ ఒక్క పరీక్ష కూడా ఎందుకు నిర్వహించలేదు. కేటాయించిన రూ. 1,517 కోట్ల నిధుల్లో కేవలం రూ. 58 కోట్లే ఎందుకు ఖర్చు చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల నియామకం కోసం ఎన్ఆర్ఐ ఏర్పాటు చేశారు. ఎస్సి, ఎస్టి, ఒబిసి మరియు ఇడబ్ల్యుఎస్ వర్గాల యువకుల రిజర్వేషన్ హక్కులను కాలరాయడానికి ఉద్దేశపూర్వకంగా పనిచేయకుండా ఉంచారా" అని ప్రధాని మోడీని నిలదీశారు.పోటీ పరీక్షల ప్రశ్నాపత్రం లీక్‌ల గురించి కూడా ప్రస్తావించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) పరీక్షల్లో అక్రమాలకు నిలయంగా, పేపర్‌లీక్‌లకు వినియోగించబడింది. ఎన్ఆర్ఏ ఎటువంటి పరీక్షను నిర్వహించలేదు. విద్యావ్యవస్థను నాశనం చేసి యువత భవిష్యత్తును కూలదోయాలని బిజెపి– ఆర్ఎస్ఎస్ శపథం చేశాయి. ఎన్ఆర్ఏ సమస్యను గతంలో కూడా లేవనెత్తాం. కానీ మోడీ ప్రభుత్వం మౌనం వీడనని ప్రతిజ్ఞ చేసిందని ఎద్దేవా చేశారు.

# బట్టీ పట్టడం వద్దు

**ఇండోర్,జూలై 14 :** మధ్యప్రదేశ్లోని మొత్తం 55 జిల్లాల్లో 'ప్రధానమంత్రి కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్'లను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రారంభించారు. అందౌర్లోని అటల్ బిహారి వాజ్‌పేయి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలుత 11లక్షల మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిన అమిత్ షా.. ఇండోర్ సహా అన్ని జిల్లాల్లో అభివృద్ధి చేసిన పీఎం కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సను వర్చువల్గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బట్టి పట్టడం ద్వారా విద్యార్థుల స్కోరు. పెరిగినా వారిలో నైపుణ్యాలు అభివృద్ధి చెందవన్నారు. నూతన విద్యా విధానం కింద ఏర్పాటు చేసిన పీఎం ఎక్సెలెన్స్‌తో విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందుతాయని తెలిపారు."సాధారణంగా ముంబయిని దేశ ఆర్థిక రాజధానిగా చెబుతుంటాం. అదే మాదిరిగా మధ్యప్రదేశ్‌కు అందౌర్ వాణిజ్య రాజధాని మాత్రమే కాదు. ఇప్పుడు ఇదొక ఎడ్యుకేషన్ హబ్‌గా అవతరించడం సంతోషంగా ఉంది. నూతన విద్యా విధానం పరిమాణం కన్నా నాణ్యతపై ప్రధానంగా దృష్టి పెట్టింది. మధ్యప్రదేశ్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని కోరుకొంటున్నా. ఇండౌర్ నగరంఅప్పటివరకు పరిశుభ్రత, రుచులు. సుపరిపాలన, సహకారం, భాగస్వామ్యానికి ప్రసిద్ధి. ఇక నుంచి చెట్ల పెంపకానికి ప్రత్యేకంగా నిలుస్తుంది. ఇందార్ స్మార్ట్ సిటీ, మెట్రో సిటీ, క్లీన్ సిటీ, మోడర్న్, సిటీగా అందరికీ తెలుసు.. కానీ ఇకపై గ్రీన్ సిటీ కూడా. భారీగా మొక్కలు పెంచడం ద్వారా మధ్యప్రదేశ్ యావత్ భారత దేశానికి ఆక్సిజన్ అందించే పని చేస్తోంది" అని అమిత్ షా. ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, ఉన్నత విద్యాశాఖ మంత్రి ఇందర్ సింగ్ పర్మార్, తదితరులు పాల్గొన్నారు. దాదాపు రూ. 450 కోట్ల వ్యయంతో పలు కళాశాలలను సీఎం కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సుగా ఈ కళాశాలల్లో నూతన విద్యావిధానానికి అనుగుణంగా అన్ని కోర్సులూ అందించనున్నారు. ఉపాధి ఆధారితంగా విద్యనందించనున్నట్లు అధికారులు తెలిపారు.

## అక్రమ లబ్ధిదారులకు రికవరీ

# నోటీసుల నిలిపివేత

**హైదరాబాద్, జూలై 14 (ఆంధ్రపత్రిక):** సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన, పొందుతోన్న అనర్హులకు నోటీసులివ్వడంపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సంక్షేమ పథకాల్లో అనర్హులు లబ్ధిపొందినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని, త్వరలోనే అర్హులే లబ్ధి పొందేలా స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేస్తామని పేర్కొంది. మార్గదర్శకాలు వచ్చే వరకూ రికవరీ నోటీసులు ఇవ్వొద్దని సీఎస్ శాంతి కుమారి అధికారులకు సూచించారు. అనర్హులకు లబ్ధి, రికవరీపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించనిట్లు వెల్లడించారు. ఈ క్రమంలోనే సంక్షేమ పథకాల్లో అక్రమంగా లబ్ధి పొందిన వారి నుంచి సొమ్ము రికవరీ చేసే చర్యలను తాత్కాలికంగా నిలిపివేయాలని అధికారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. అర్హత లేకపోయినప్పటికీ ఆసరా పింఛన్లు, రైతుబంధు పొందారంటూ ఇటీవల ఇచ్చిన రికవరీ నోటీసులు వివాదాస్పదంగా మారడంతో ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. ౦ ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సచివాలయం, జిల్లాస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వివిధ సంక్షేమ పథకాల్లో కొందరు అన ర్హులు లబ్ధి పొందినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిం దని సీఎస్ పేర్కొన్నారు.

# 'నరేంద్ర మోదీ' టాప్

(మొదటిపేజీ తరువాయి)

అధ్యక్షుడు జో బైడెన్, దుబాయ్ కింగ్ షేక్ మహ్మద్, పోప్ ఫ్రాన్సిస్‌నూ దాటేశారు. ఎక్స్ అకౌంట్‌లో ఫాలోవర్ల సంఖ్య. ఎక్స్ అకౌంట్‌లో మోదీని ఫాలో అవుతున్న వారి సంఖ్య 100 మిలియన్లు.. అంటే 10 కోట్లను అధిగమించింది. ఈ స్థాయిలో ఫాలోవర్లు ఉన్న దేశాధ్యక్షుడు గానీ, ప్రధానమంత్రి గానీ మరొకరు లేరు. గతంలో కూడా 100 మిలియన్లను అందుకున్న వారు మరెవరూ లేరు కూడా. మూడు సంవత్సరాల వ్యవధిలో ఈ ఫాలోవర్ల సంఖ్య అమాంతం పెరగడం ప్రాధాన్యతను సంతరించుకుంది. 2021 నాటికి ఈ సంఖ్య 30 మిలియన్లుగా ఉండేది. తాజాగా ఇప్పుడది 100 మిలియన్లను అధిగమించింది. జాతీయ, అంతర్జాతీయంగా దీనితో పోటీ పడే మరో లీడర్ లేదు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎక్స్ అకౌంట్‌ను ఫాలో అవుతున్న వారు 26.40 మిలియన్ల మంది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్– 27.5, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్– 19.9, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ– 7.4, లాలూ ప్రసాద్ యాదవ్– 6.3, తేజస్వి యాదవ్– 5.2, శరద్ పవార్– 2.9 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు.




# రాష్ట్ర ప్రభుత్వానికి అంబులెన్స్ అందించిన పర్వతనేని ఫౌండేషన్

**రాష్ట్ర ప్రభుత్వానికి అంబులెన్స్ అందించిన పర్వతనేని ఫౌండేషన్**

**ఉండవల్లిలో సీఎం చంద్రబాబు చేతుల మీదగా ప్రభుత్వానికి అందజేత**

**అమరావతి, జూలై 14(ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి పర్వతనేని ఫౌండేషన్ తరపున అంబులెన్స్‌ను అందజేశారు. పర్వతనేని ఫౌండేషన్–లుగాంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా ఉండవల్లిలో సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ అంబులెన్స్‌ను ప్రభుత్వానికి అందజేశారు. దివంగత టీడీపీ నేత కేంద్రమాజీ మంత్రి పర్వతనేని ఉపేంద్ర 88వ జయంతి సందర్భంగా పర్వతనేని ఫౌండేషన్ నుండి ఆయన తనయుడు పి.వివేక్ ఆనంద్ అంబులెన్స్‌ను అందించారు. క్రిటికల్ కేర్ వైద్యంలో ఈ అంబులెన్స్ కీలకంగా పని చేస్తుందని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. అంబులెన్స్ అందించిన పర్వతనేని ఫౌండేషన్ సెక్రటరీ, కేంద్ర మాజీ మంత్రి ఉపేంద్ర కుమారుడు వివేక్ ఆనంద్‌ను సీఎం చంద్రబాబు అభినందించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సమయంలో జనరల్ సెక్రటరీగా పని చేసిన పర్వతనేని ఉపేంద్రతో తన అనుబంధాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పర్వతనేని ఉపేంద్ర కుటుంబ సభ్యులు, లుగాంగ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అన్నే రామకృష్ణ మృతిపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

**ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి: మంత్రి లోకేష్**

**రామకృష్ణ మృతి టీడీపీకి తీరని లోటు**

**సీఎం చంద్రబాబు సంతాపం**



**అమరావతి, జూలై 14 (ఆంధ్రపత్రిక):** ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడికి చెందిన తెదేపా నేత అన్నే రామకృష్ణ మృతిపై సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ సంతాపం తెలిపారు. రామకృష్ణ హఠాన్మరణం దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఈ మేరకు ఎక్స్(ట్విటర్)లో పోస్ట్ చేశారు. తెదేపాలో కీలకమైన ఓటర్ వెరిఫికేషన్ విభాగంలో రామకృష్ణ ఎంతో క్రియాశీలకంగా వ్యవహరించారని.. సమర్థంగా పనిచేశారని చంద్రబాబు కొనియాడారు. ఓటర్ వెరిఫికేషన్లో మంచి అనుభవం ఉన్న ఆయన్ను ఓటర్ రామకృష్ణగా పిలిచేవారని గుర్తుచేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. రామకృష్ణ కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. తెదేపా కోసం అహర్నిశలు శ్రమించిన రామకృష్ణ అన్నకు అశ్రు నివాళులర్పిస్తున్నానని లోకేశ్ పేర్కొన్నారు. ఓటర్ వెరిఫికేషన్ విభాగానికి ఆయన ఎనలేని సేవలందించారన్నారు.



# శ్రీవారి సేవలో సీఎస్

**తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిరబ్ కుమార్ ప్రసాద్..**

**తిరుమల, జూలై 14 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ దంపతులు ఆదివారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. స్వామి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు, డైరీ, క్యాలెండర్‌ను జేఈవో వీరబ్రహ్మం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, జేఈఓ గౌతమి, తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఆదితి సింగ్, డెప్యూటీ ఈవోలు లోకనాథం, హరీంద్ర నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాలకు సహకారం అందిస్తాం



**రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) నిర్వాహకులు మాంఛో ఫెర్రర్**

**మాంఛో ఫెర్రర్‌ని సత్కరించిన మంత్రి లోకేష్**

**అమరావతి,జూలై 14 (ఆంధ్రపత్రిక):** ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) నిర్వాహకులు మాంఛో ఫెర్రర్ తెలిపారు. ఆదివారం ఆయన విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఫెర్రర్‌ని మంత్రి మంగళగిరి చేనేత శాలువాతో సత్కరించారు. ప్రభుత్వానికి సమాంతరంగా ఆర్డీటీ అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. విన్సెంట్ ఫెర్రర్ 1969లో ప్రారంభించిన ఆర్డీటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికీ ఏపీ, తెలంగాణలో 3వేల గ్రామాల్లో సేవలు అందిస్తున్నారని మంత్రి లోకేశ్ తెలిపారు.

రూ.వేల కోట్లు ఖర్చు చేసి గ్రామాల్లో ఆసుపత్రులు, ఇళ్ల నిర్మాణం, పేదలకు విద్య, వైద్య, ఆర్థిక సాయం, చెక్ డ్యామ్లు, తాగునీటి సదుపాయం కల్పిస్తున్నారని కొనియాడారు. యువగళం పాదయాత్రలో ఆర్డీటీ కార్యాలయాన్ని సందర్శించిన లోకేశ్.. తెదేపా ప్రభుత్వం వచ్చిన వెంటనే ఈ ట్రస్ట్ సేవల్ని మరింత విస్తరించే విధంగా కలిసి పనిచేద్దా మని నిర్వాహకులకు చెప్పారు. ఉపాధి కల్పన, స్వయం ఉపాధి, మహిళా సాధికారత, యువతకు స్కిల్ డెవలప్మెంట్, ఫారిన్ లాంగ్వేజెస్ నేర్పించడం ద్వారా ఇతర దేశాల్లో ఉద్యోగ అవకాశాలు వంటి ప్రభుత్వం చేపట్టే కార్యక్రమా లకు ఆర్డీటీ సహకారం అందిం చాలని మంత్రి కోరారు.

ఈ ప్రాతిపాదనపై స్పందించిన ఆర్డీటీ నిర్వాహకులు ఉమ్మడి ప్రణాళిక సిద్ధం చేసుకొని ప్రభుత్వంతో కలిసి గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందిస్తామని తెలిపారు.

# మంత్రి సవిత సహాయక చర్యలు

**మంగళగిరి, జూలై 14 (ఆంధ్రపత్రిక):** గుంటూరు జిల్లా మంగళగిరిలోని తెనాలి ఫ్లైఓవర్ వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆటోను కారు ఢీకొన్న ఈ ఘటనలో బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మరో నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. అదే మార్గంలో వెళ్తున్న మంత్రి సవిత ప్రమాదాన్ని గమనించారు. కాన్వాయ్ ఆపి సహాయక చర్యలను పర్యవేక్షించారు. క్షతగాత్రులకు మంచినీరు తాగించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. దగ్గరుండి క్షతగాత్రులను ఆసుపత్రికి పంపించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను మంత్రి సవిత ఆదేశించారు.





# రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**గంగానమ్మ తల్లి ఆలయంలో మంత్రి లోకేష్ దంపతుల పూజలు**





**తాడేపల్లి,జూలై 14 (ఆంధ్రపత్రిక):** తాడేపల్లిలోని గంగానమ్మతల్లి ఆలయ పునఃనిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దంపతులు పాల్గొన్నారు. లోకేష్, బ్రాహ్మణిలకు ఆలయ కమిటీ పెద్దలు ఘనస్వాగతం పలికారు. అమ్మవారికి లోకేష్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండేలా చూడాల ని కోరుతూ ప్రతిఏటా ఆషాడమాసంలో గంగానమ్మ తల్లి ఉత్సవాలు నిర్వ హించడం హర్షణీయమని అన్నారు. తాడేపల్లికి చెందిన సీనియర్ నేత దొంతి రెడ్డి సాంబిరెడ్డి నేతృత్వంలో ఇటీవల ఆలయాన్ని పునఃనిర్మాణాన్ని చేపట్టారు. ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేసిన సీనియర్ నేత దొంతి రెడ్డి సాంబిరెడ్డి, కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.

ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయ, సహకారాలు అందిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబదయ్య, జనసేన నియోజ కవర్గ సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాస్, టిడిపి తాడేపల్లి టౌన్ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, టిడిపి, జనసేన, బీజేపి నియోజకవర్గ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

ఆంధ్రపత్రిక ఫొటోలు: సిహెచ్.విజయభాస్కర్



తెలంగాణాలోని, హైదరాబాద్ భాగ్య నగర్ శ్రీ మహంకాళీ జాతర సందర్భంగా శ్రీ కనకదుర్గ అమ్మవారికి ప్రతి సంవత్సరము వలే(గత 15 సంవత్సరాలుగా) ఈ ఏడాది కూడా బంగారు బోనం సమర్పించుటకు పోతురాజుల విన్యాసాలు, వివిధ కళాకారుల వేషధారణలు, నృత్యాలు, కోలాటం మరియు సాంస్కృతిక కార్యక్రమాలుతో సుమారు 1000 మంది పైగా ఊరేగింపుగా విచ్చేసినారు.. వారికి ఆలయ కార్యనిర్వహణాధికారి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం తెలంగాణ బొనాల మహాంకాళి ఉమ్మడి ఆలయాల కమిటీ సభ్యులు శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శనం చేసుకొని, బంగారు భోనం సమర్పించారు.

– విజయవాడ, (ఆంధ్రపత్రిక)











Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com